సేవ, ప్రేమ, ధ్యానం, సాక్షాత్కారం

దివ్య జీవన సంఘం

Pages - 60 - Rs. 10/-

# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక


ఏప్రిల్ : 2019 శ్రీ వికారి :- చైత్రం

సంపుటి : 17 సంచిక - 06

## శ్రీ వికారి సంవత్సరాది శుభాకాంక్షలు




స్వామి శివానంద



స్వామి చిదానంద



స్వామి దేవానంద



స్వామి సత్యవ్రతానంద




## శ్రీ సీతారామ కల్యాణం : శ్రీరామనవమి

శ్రీ వికారి సం॥ర చైత్ర శుక్ల నవమి : 13-04-2019

## ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine* : **SIVANANDA BHARATHI**



# (28) ఆ ఒక్కని గురించి నిత్యం ధ్యానంచెయ్ !

మీరు నిత్యాత్మలు ; పరిపూర్ణులు ; ఈ పరిపూర్ణ దివ్యత్వం మీ జన్మహక్కు. మీరు పరబ్రహ్మము కన్నా వేరుకారు. మీ ఆకారం ఇది ఉపాధి ; కాని మీ సహజత్త్వం బ్రహ్మతత్త్వం. జీవునిలో బ్రహ్మము ఉన్నాడు. ఇది తెలుసుకోడానికే వేదాంత శాస్త్రం ఉపయోగపడుతుంది. సర్వమూ బ్రహ్మ అని చెప్పడానికి ఈ వాక్యాలుపయోగపడతాయి.

**1) జీవో బ్రహ్మైవ నాపరః – జీవుడు బ్రహ్మమే, వేరుగా లేడు.**

**2) సర్వం ఖల్విదం బ్రహ్మ – అంతా బ్రహ్మమయం.**

**3) ఏక మేవాద్వితీయం బ్రహ్మ – అద్వితీయమైనది ఒకే ఒక బ్రహ్మము.**

అందుకే మూలమైన బ్రహ్మమును మరువరాదు. పరిపూర్ణ పవిత్ర – శుద్ధ జ్ఞానజ్యోతి స్వరూపమైన పరబ్రహ్మమే నీవు. మానసిక చాంచల్యం నిగ్రహించుకోవాలి. మాయ నుంచి తప్పించుకోవాలి. చంచల స్థితికి అతీతంగా ధైర్యంగా జీవించాలి. **“తత్ త్వమ్ అసి”** అంటే ఆ బ్రహ్మమే నీవు అని అర్థం. ఇలా బోధిస్తున్నది ఉపనిషత్తు. అలా భావిస్తే సర్వకాల సర్వావస్థల్లో మనిషి ఆనందంగా ఉంటాడు.

ద్వంద్వంలో ఉన్న వారు అద్వైత స్థితిని గుర్తించలేరు. ద్వంద్వాన్ని వదలాలి ; అప్పుడు తానే బ్రహ్మమవుతాడు. ఆధ్యాత్మిక పరిణామ సారాంశమిదే.

వేదాంతుల హృదయంలో సచ్చిదానంద స్వరూపమైన ఓంకారనామమే ఉంటుంది. ఆ దైవంతో అలా మమేకమైపోతాడు.

అందుకే ఇది సాధించడానికి మననం, ధ్యానం, చింతన చేయాలి. ఇది సర్వశ్రేయస్కరం. మీరు జీవన్ముక్తులవుదురుగాక అని ఆశీర్వదిస్తాను.

**సంగ్రహానుసరణ : ధర్మవీర**

the masthead:
# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

**Sivananda Bharathi**
**Spiritual Monthly Magazine**

**Vol :17 Edition: 6** సంపుటి: 17 సంచిక: 06 శ్రీ వికారి : చైత్రం ఏప్రిల్ – 2019 **April - 2019**

**బ్రహ్మలీనులు పరమపూజ్యులు, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి చిదానంద, శ్రీ స్వామి దేవానంద ఆశీస్సులతో**

వ్యవస్థాపకులు :
**బ్రహ్మలీన స్వామి సత్యవ్రతానంద**

సంపాదకులు :
**ఆచార్య కసిరెడ్డి**

సహ సంపాదకులు :
**తిప్పరాజు కొండల్‌రావు**

సంపాదక మండలి :
**బొప్పన అరుణాదేవి**
**జి. సుధీర్‌కుమార్**
**డా॥ భేరీ సునీత**
**మరీచిక**

**శివానంద భారతి చందా వివరాలు.** సంవత్సరం చందా రూ.100/– శాశ్వత చందా రూ. 1100/–. సంవత్సర చందా కన్నా ఎక్కువ పంపరాదు. శాశ్వత చందా, పత్రిక నడచినంత కాలం అని గ్రహించగలరు.

## విషయసూచిక


| | |
|---|---|
| ఆత్మీయ భారతి – నిత్యకార్యక్రమాలు –ఆశ్రమ కార్యవర్గం | 4 |
| సంపాదక భారతి – ఎన్నికలు : ధర్మయుద్ధమా ! | 5 |
| హిందూ ధర్మ సమగ్ర స్వరూపం – స్వామి శివానంద | 9 |
| భావ పరిణతి – మానవ జీవితం – స్వామి సర్వవిదానంద | 14 |
| శ్రీ రమణతత్త్వము – శ్రీమతి బొప్పన అరుణాదేవి | 18 |
| మీ దివ్యత్వాన్ని మరిచిపోవద్దు – అను. తిప్పరాజు కొండల్‌రావు | 21 |
| శ్రీరామనామం – ఆచార్య కసిరెడ్డి | 25 |
| శ్రీమద్భగవద్గీత – వ్యక్తిత్వ వికాసం – ధర్మవీర | 29 |
| భజన భారతి – ఆడిపాడి | 30 |
| ప్రార్థన భారతి – ఆచార్య కసిరెడ్డి | 31 |
| జీవుడా మేలుకో ! – బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి | 32 |
| నారాయణీయం – శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం | 34 |
| శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం – ఆచార్య కసిరెడ్డి | 40 |
| పరమప్రేమ స్వరూపుడు – పరమాత్మ – ఆకుల రామయ్య | 42 |
| శ్రీ రామాష్టోత్తర శతనామావళిః | 44 |
| ***Steps to Self-Realizaiton*** - Sri Sivananda | 46 |
| ***Sri Bhagavannama ....*** - Sri Muthuraman | 50 |
| ***Philosohpy ...*** - Dr. Vanasri | 52 |
| ప్రకటన భారతి | 55 |
| వార్తా భారతి | 56 |
| విశేష భారతి | 58 |


**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. ఆశ్రమ పత్రిక ఆలోచనా మాధ్యమం మాత్రమే.**

**ఆత్మీయ భారతి**

**సేవించు, ప్రేమించు, ధ్యానించు-సాక్షాత్కారం పొందు**

**ధర్మం అంటే!**

**శ్లో॥ ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః ।**
**ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్ ॥** (మనుస్మృతి)

తా॥ ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయకుండడం, శుభ్రత, ఇంద్రియాదులకట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు.

**ధర్మపథం - భారతం**

**కం॥ ఒరులేయవి యొనరించిన - నరవర ! అప్రియము తన మనంబునకగు, తా**
**నొరులకు నవి సేయకునికి - పరాయణము పరమ ధర్మపథములకెల్లన్**

తా॥ ఇతరులు ఏది చేసినచో మన మనస్సునకు కష్టము కలుగునో, ఆ పని మనము ఇతరులకు చేయకూడదు. ధర్మమార్గములలో కెల్ల ఇదే గొప్పది. **- భారతం**

# నిత్యకార్యక్రమాలు

ఆశ్రమాల ద్వారా హిందూధర్మ ప్రచారం జరగాలి. భక్తి, జ్ఞాన, కర్మయోగాలకు సంబంధించిన గ్రంథాల గురించి జిజ్ఞాసువులకు తెలియజేయాలి.

నిజానికి శిక్షణా తరగతులు రెండు మూడు నెలలకోసారి నిర్వహించాలి. ప్రతి పండుగకు సంబంధించిన కార్యక్రమాలు చేయాలి. ఆశ్రమం సాధుసంతులకు ఆశ్రయమివ్వాలి. గణపతి, దేవీ, శ్రీరామ నవరాత్రుల ఉత్సవాలు సాధ్యమైనంత మేరకు కొనసాగించాలి.

ఆధ్యాత్మిక సంబంధించిన కరపత్రాలు, స్తోత్రాలు, సూక్తులు, చిన్నచిన్న పుస్తకాలు ప్రచురించి ఉచితంగా పంపిణీ చేయాలి. వ్యాస, వాల్మీకి, శంకర, రామానుజ, మధ్వ, పరమహంస, వివేకానంద, శివానంద, శ్రీ రమణ, మలయాళ స్వామి తదితరుల జయంతులు నిర్వహించాలి.

ఇలా ఆశ్రమం నిరంతరం ఏదో ఒక సందేశాన్ని అందిస్తూ, ఆధ్యాత్మిక పరంగా వ్యక్తులను నిత్య చైతన్య శీలురనుగా తీర్చిదిద్దాలి. ఈ అన్ని విషయాల్లో మార్గదర్శనంచేసే భక్తుల సహకారాన్ని మేం ఆశిస్తున్నాం.

ధన్యవాదాలతో . . .

**శ్రీ శివానందాశ్రమం**
పద్మారావునగర్, సికింద్రాబాద్
01-04-2019

భవదీయ
**ఆశ్రమ కార్యవర్గం**
**శివానంద భారతి, సంపాదక మండలి**

# ఎన్నికలు : ధర్మయుద్ధమా !

మనదేశంలో 2019 ఏప్రిల్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి సార్వత్రిక ఎన్నికలు. లోకసభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల (ఆంధ్ర, ఆరుణాచల్, ఒరిస్సా, సిక్కిం) ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక యుద్ధం మొదలయ్యింది అని ప్రెస్ (ఫోర్త్ ఎస్టేట్, ప్రింట్ మీడియా, ఎలాక్ట్రానిక్ మీడియా) ప్రకటించింది. ఎన్నికలను యుద్ధంతో పోల్చడం సంచలనం సృష్టించడానికే !

నేను యుద్ధం చేయనన్నాడు అర్జునుడు. నీవు చేసేది అధర్మం మీద యుద్ధం ; వ్యక్తుల మీద కాదన్నారు గీతాచార్యులు.

**అర్జునా ! నీ స్వీయ ధర్మము । తలచి రణముకు జంకబోకుము**
**ధర్మయుద్ధము కన్న గొప్పది । క్షత్రియున కింకేది లేదోయ్ (గీత : 2-31)**

అర్జునుని స్వీయధర్మం క్షత్రియ ధర్మమే. యుద్ధానికి వెనుకంజవేయకు ; నీవు చేసేది ధర్మయుద్ధం. క్షత్రియునికి ఇంతకంటే మించింది లేదన్నారు గీతాచార్యులు. అంతేకాదు ఇంకా ఇలా అన్నారు.

**ఇంక నీవీ ధర్మయుద్ధము చేయకుంటే, మిన్నకుంటే**
**స్వీయధర్మ తిరస్కృతమ్మున కీర్తిపోవును పాపమబ్బును (గీత : 2-33)**

**చచ్చిపోతే స్వర్గమబ్బును, జయము పొందితె రాజ్యసుఖములు**
**అందుకే యుద్ధంబు చేయగ నిశ్చయమ్మొనరించి లేవోయ్ (గీత : 2-37)**

**సుఖము దుఃఖము లాభనష్టము జయాపజయములలో సమత్వము**
**ఉంచి యుద్ధము చేయబూనుము దీనపాపము నీకు అంటదు (గీత : 2-38)**

కౌరవులు అధార్మికులు ; పాండవులను కపట జూదంలో ఓడించి అడవికి పంపారు. వారు తిరిగి వచ్చాక, అర్ధ రాజ్యంకాదు కదా ! సూదిమొన మోపినంత భూమిని కూడా ఇచ్చేది లేదన్నారు.

అసూయతో పెరిగితే ఈర్ష్య పడటం నేర్చుకుంటాడు

పాండవులను చిన్నప్పటి నుండే కష్టపెట్టారు. భీమునికి విషాన్నం పెట్టారు ; కాళ్లు చేతులు కట్టి నీటిలో వేశారు. లక్కయింటికి నిప్పుపెట్టి పాండవులను చంపాలని చూశారు.

అరణ్యవాసంలో ఘోషయాత్రతో అవమానించాలనుకొన్నారు. అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు ఉత్తరగోగ్రహణంచేసి, వారిని పసిగట్టి, మళ్లీ అరణ్య అజ్ఞాతవాసాలకు పంపించాలని చూశారు.

అన్నిటిని మించి నిండు సభలో దుశ్శాసన పర్వం జరిగింది. ద్రౌపదిని వెంట్రుకలు పట్టి ఈడ్చుకొని రావడమే కాకుండా, వస్త్రాపహరణం చేశారు. నల్లనయ్య ఆదుకోవడంవల్ల కౌరవసభ మానం దక్కింది.

ఇంత జరుగుతున్నా ధార్మిక శక్తి (పాండవశక్తి) ఎందుకు తలవంచింది. మాటకు కట్టుబడి తలవంచిందని విజ్ఞులంటారు. అన్యాయానికి తలవంచడమేమిటని విమర్శకులంటారు.

అసలు మహాభారతమే మానవాంతఃకరణ మహాదర్పణం. ప్రపంచమనే మహాభారతంలో (మహా రాజ్యంలో) ఎన్ని మనస్తత్వాలున్నాయో, ఎన్ని విశేషాలున్నాయో అన్ని వ్యాస మహాభారత గ్రంథంలో ఉన్నాయని పెద్దలంటారు.

ఇంకేం ! ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో విషాదంలో పడ్డనరునికి ధర్మబోధ జరిగింది. ధర్మయుద్ధం జరిగింది ; అధర్మం ఓడింది ; ధర్మం జయించింది.

అందుకే విశ్వమానవులకు గీత ధర్మశాస్త్ర గ్రంథంగా నిలిచింది. మహాభారతం అధ్యయన గ్రంథమై ఆహ్వానించింది ; నీ కర్తవ్యం నీవు నిర్వర్తించాల్సిందేనని ప్రబోధించింది ; పథ నిర్దేశం చేసింది. ధర్మ విజయమే గమ్యం అని సందేశమందించింది.

ఇంత ధర్మం తెలిసినవారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎందరో ఉన్నారు. కాని గెలుపే ముఖ్యంగా భావించేవారు ధర్మం వదలివేశారు ; అధర్మ మార్గంలో నడుస్తున్నారు. ఎన్ని అధర్మాలు.

1) సాధ్యంకాని వాగ్దానాలు చేయడం,

2) కులాల వారీగా జాతిని చీల్చడం,

3) సామాజిక సమరసతకు గండి కొట్టడం,

**అదృష్టం ఉన్న వ్యక్తి జీవితంలో ఒక్కసారి గెలుస్తాడు. ...**

4) మద్యం పంపిణీచేసి తాగనోళ్లను కూడా తాగుబోతులుగా మార్చడం,

5) ధనం పంచి ఓట్లు దండుకోవడం,

6) ఎన్నో రకాల వస్తువులు, చీరలు, పంచలు పంచడం,

7) ఎన్నికల యుద్ధమనీ, సర్వశక్తుల్ని సమకూర్చుకొమ్మని పబ్లిగ్గా బోధించడం, ఆ సర్వశక్తులూ అధార్మికమైనవే కావడం,

8) రాజకీయ హత్యలు చేయడం,

9) కిడ్నాపులు కొనసాగించడం,

10) అభ్యర్థుల్ని భయపెట్టడం, అభ్యర్థుల కుటుంబ సభ్యుల్ని బెదరించడం,

11) ఒక పార్టీలో టిక్కెట్టు రాకపోతే మరో పార్టీకి మారడం,

12) గెలిచిన తర్వాత ఆ పార్టీని తన్నేసి మరో దాంట్లో చేరడం.

13) గెలిచిన వాళ్లు కూడా డబ్బుకు అమ్ముడు పోవడం,

14) ప్రచారంలో దొంగలు, దద్దన్నలు, దద్దమ్మలు, సిగ్గులేనోళ్లు, కుక్కలు, గాడిదలు వంటి పదాల్ని ఉపయోగించడం,

15) కులరాజకీయాలు పెచ్చరిల్లడం,

16) మత రాజకీయాలు పెరగడం,

17) సంతృప్తీకరణ విధానం పాటించడం,

18) సెంటిమెంట్సును ఉపయోగించి బొట్టు బిళ్లలు, గాజులు, మత చిహ్నావస్తువులు పంచడం,

19) మత గ్రంథాల మీద ప్రతిజ్ఞలు చేయించడం,

20) దేనికీ పన్ను గట్టాల్సిన అవసరం లేదని ప్రచారం చేయడం,

21) అన్నీ ఫ్రీగా మీకందుతాయి అని ప్రలోభ పెట్టడం,

**... ప్రతిభ ఉన్న వ్యక్తి ఒక్కోసారి జీవితంలో ఓడిపోతాడు**

22) పెళ్లి ఖర్చు, పిండం పెరిగే ఖర్చు, పుట్టుకల ఖర్చు – చివరికి చావు ఖర్చుకూడా, గెలిస్తే మేము భరిస్తాం అని ప్రలోభ పెట్టడం,

23) భర్త, భార్య, కొడుకు, కోడలు, కూతురు, అల్లుడు, మనుమడూ, మనుమరాలుకు కూడా టిక్కెట్టు సంపాదించడం, ఒక పార్టీలో కాకపోతే మరో పార్టీలోకి దూకేయడం,

24) వ్యాపారుల నుండి, కంట్రాక్టర్ల నుండి, పారిశ్రామిక వేత్తల నుండి ఎన్నికల ఖర్చు రాబట్టడం,

25) ప్రధాన దేవాలయాల హుండీ డబ్బుల్ని తమ పార్టీ ప్రచారానికి చాటుగా వాడు కోవడం, పార్టీకి డబ్బులిచ్చే వారినే ట్రస్టు బోర్డుల్లో చేర్చుడం,

26) నిర్లజ్జగా దేవుని సొమ్ము తినడం,

27) సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి, గోడమీది పిల్లుల్లా రాజకీయులు వ్యవహరించడం,

28) ప్రచారంలో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించడం,

29) సినీతారలను, ఆటగాళ్లనూ, డ్యాన్సర్లను ప్రచారంలో ఉపయోగించుకోవడం ...

30) పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదులకు మద్దతుపలికి, ఇక్కడి ముస్లింల ఓట్లు సంపాదించాలని దేశద్రోహానికి పాలుబడ్డం,

31) పూర్వ రజాకార్లకు తొత్తులుగ వ్యవహరించడం,

32) భారత్‌మాతాకిజై, వందేమాతరం పదాలు వాడమని ప్రకటించి ప్రచారం చేసుకోవడం,

33) ప్రత్యేకహోదాల, ప్రత్యేక ప్రతిపత్తుల పేరిట అఖండ జాతీయతకు గండి కొట్టడం,

... ఇలా ఇలా ఇంకా ఎన్నో ; ఇన్ని విధాల అధర్మాచరణకు ఒడిగట్టే విధంగా సాగుతున్న సార్వత్రిక ఎన్నికలు. పైగా హిందూత్వాన్ని దూషిస్తే ఓట్లు పడతాయనుకొని "హిందూగాళ్లు–బొందూగాళ్లు" అని తిక్క తిక్కగా మాటాడి హిందూజాతినే కించపరిచే రాస్కెల్సు ఉండడం...

ఇప్పుడు చెప్పండి ! గీతాధర్మ బోధతో ఈ రాజకీయంలో జరిగే అధర్మాన్ని అణచేసి, ధర్మానికి విజయం కలిగేట్టు చేస్తారా ! ధర్మానికీ, సంస్కృతికీ, దేశానికీ విజయం సిద్ధిస్తుందా! స్వరాజ్యం సురాజ్యమవుతుందా !!!

✶

**మోసేది బరువనుకుంటే దింపెయ్యాలనిపిస్తుంది. ...**

# హిందూ ధర్మ సమగ్ర స్వరూపం
## (ALL ABOUT HINDUISM)

## ఏడో అధ్యాయం

*(గత సంచిక తరువాయి)*

## హిందువుల ఆరాధన

**- శ్రీ స్వామి శివానంద**

### పూజ లేదా ఉపాసన

ఆరాధన భక్తుడికి భగవంతుడి పట్ల వుండే భక్తికి, ప్రేమకు, హృదయం నుంచి పెల్లుబికే గౌరవానికి ప్రతీక. భగవంతుణ్ణి దర్శించుకోవాలనే కాంక్ష, 'అతడి' లో ఐక్యం కావాలనే ఆధ్యాత్మికతృష్ణకు సంకేతం. అపారమైన భక్తి ప్రపత్తులను అనుగ్రహించాలని తన అజ్ఞానమనే తెరను ఛేదించాలనీ భగవంతుణ్ణి ఆర్తితో ప్రార్థిస్తాడు భక్తుడు. అతడి కృపాకటాక్షాలకొరకు దీనంగా ఎదురుచూస్తాడు. నిరంతరం భగవన్నామస్మరణ చేస్తాడు. 'అతడి' మంత్రాన్ని జపిస్తాడు. 'అతణ్ణి' స్తుతిస్తాడు. 'అతని' లీలలను వింటాడు, గానం చేస్తాడు, 'అతడి' ధామంలో 'అతడి' భక్తుల సాంగత్యంలో జీవిస్తాడు. 'అతడి' రూపాన్ని 'అతడి' లక్షణాలను 'అతడి' గుణగణాల్ని 'అతడి' లీలల్ని ధ్యానంచేస్తాడు. కళ్ళు మూసుకొని భగవంతుడి దివ్యమంగళవిగ్రహాన్ని మనోనేత్రంతో దర్శించి, పరమశాంతిని, పరమానందాన్ని పొందుతాడు.

భగవంతుణ్ణి సమీపించడానికి 'అతడి' సన్నిధిని చేరడానికి 'అతడి' దర్శనం పొందడానికి భక్తుడుచేసే ఉపాసనే పూజ. భగవంతుడి సన్నిధిలో కూర్చోవడం, తాను ఎన్నుకున్న ధ్యేయాన్ని చేరడానికి, తాను పూజించే విషయంపై శాస్త్రాలు, గురువులు ఉపదేశించిన విధంగా ధ్యానంచేయడమే ఉపాసన. ఒక పాత్ర నుంచి మరోపాత్రలోకి అవిచ్ఛిన్నంగా ప్రవహించే తైలధారలాగా ఒకే ఆలోచనమీద దృఢంగా, నిశ్చలంగా మనస్సును నిలిపిఉంచడమే ఉపాసన. శారీరక, మానసిక ఆచరణల ద్వారా, అనుష్ఠానం ద్వారా సాధకుడు, జిజ్ఞాసువు ఆధ్యాత్మికరంగంలో ప్రగతిసాధించి తన హృదయాంత రంగంలో భగవంతుడి ఉనికిని గుర్తించే సాధనే ఉపాసన.

**... బాధ్యత అనుకుంటే మోయాలనిపిస్తుంది**

## ఆరాధనవల్ల లాభాలు

భగవదారాధన హృదయాన్ని పవిత్రం చేస్తుంది, సమత్వభావనాతరంగాలను ప్రసారం చేస్తుంది, మనస్సును దృఢపరుస్తుంది. మనోభావాలను స్వచ్ఛపరచి ఉన్నతంగా చేస్తుంది. పంచకోశాలను సమైక్యపరుస్తుంది. చివరిగా భగవంతుని సాన్నిధ్యానికి చేర్చి భగవత్సాక్షాత్కారం కలుగజేస్తుంది.

ఉపాసన భక్తుణ్ణి భగవంతుడి సాన్నిధ్యంలో కూర్చొని 'అతడి' తో మాట్లాడేలా చేస్తుంది. భక్తుడి మనస్సునిండా శుద్ధభావాన్ని, భగవంతుడి పట్ల నిర్మలమైనప్రేమను నింపుతుంది. క్రమంగా మామూలు మనిషిని దివ్యమానవుడిగా మారుస్తుంది. ఉపాసన మనోవికారాలను మార్చి వేస్తుంది. రజో, తమో గుణాలను నాశనం చేసి మనస్సునిండా సత్వగుణాన్ని, శౌచాన్ని నింపుతుంది. ఉపాసన వాసనలను, తృష్ణను, అహంకారాన్ని, కామ, క్రోధ, అసూయ, ద్వేషాదులు మొదలైన వాటిని నాశనం చేస్తుంది. మనస్సును లోనికి త్రిప్పి అంతర్ముఖవృత్తిని ప్రేరేపిస్తుంది. చివరికి భక్తుడు భగవంతుడి సమ్ముఖంలోవుండేలా భక్తుడికి జననమరణాల చక్రం నుండి విముక్తికలిగించి అతడికి శాశ్వతస్వేచ్ఛను, అమరత్వాన్ని ప్రసాదిస్తుంది.

భ్రమరకీటక న్యాయానుసారం మనస్సు దేనిగురించి తదేకంగా ధ్యానం చేస్తుందో దాని రూపం దాలుస్తుంది. నీవు దేని గురించి ఆలోచిస్తావో ఆవిధంగా మారిపోతావు. ఇది తిరుగులేని మనోధర్మం. ఉపాసనలో ఒక నిగూఢమైన అచింత్యశక్తి వుంది. ఈ శక్తి ప్రభావంవల్ల ధ్యాత, ధ్యానం ఏకమవుతారు. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ఇలా అంటాడు "ఓ పరంతపా! అనన్య భక్తి ద్వారా మాత్రమే నన్ను దర్శించడం, తత్వజ్ఞానం పొందడం, ఏకభావస్థితి పొందడం సాధ్యమౌతుంది (అధ్యా. 11-54).

పతంజలిమహర్షి తమ రాజయోగసూత్రాలలో తరచు ఉపాసనాప్రాధాన్యత గురించి వివరిస్తారు. రాజయోగికి కూడా ఉపాసన అవసరం. రాజయోగికి కూడా ఇష్ట దేవతలు వుంటారు. ఆ దేవత యోగీశ్వరుడైన కృష్ణుడు లేదా భగవంతుడు శివుడు కావచ్చు. భగవంతుడికి ఆత్మసమర్పణ చేసుకోవడం రాజయోగంలో, క్రియాయోగంలో ఒక అంగం. "ఉపాసన ద్వారా సమాధి అవస్థను చేరవచ్చు" అంటారు పంతజలి మహర్షి.

ఆధ్యాత్మికప్రగతికి, ఆధ్యాత్మికఉన్నతికి, ధర్మసంపాదనకు అనువైన సాధనలన్నిటిలో ఉపాసన అతిముఖ్యమైంది, అనివార్యమైంది. అన్నిరకాల మానవులకు, అన్నివర్గాల వారికి అత్యంత లాభదాయకం. అతిసులభం. అన్నపానాదులు, నిద్ర, భయం, మైథునం మొదలైనవి పశువులలోను, మనుష్యుల లోను అగుపడే సాధారణగుణాలు. అయితే మనిషిని నిజమైన మనీషిగా, దివ్య మానవుడిగా మార్చేది ధార్మిక చైతన్యం. ఎలాంటి ఉపాసన చేయకుండా బాహ్యేంద్రియ జీవితం గడిపే మనిషి, మానవరూపంలో వున్న పశువు లాంటివాడే.

**ఏ పనైనా నిండు ప్రేమతో చేసి చూడండి. ...**

## సగుణ, నిర్గుణ ఉపాసనలు

ఉపాసన రెండువిధాలు. ప్రతీకఉపాసన, అహంగ్రహఉపాసన. ప్రతీక అంటే ఒక గుర్తు. ప్రతీకఉపాసనే సగుణఉపాసన. అహంగ్రహఉపాసన అంటే రూపరహిత, గుణరహిత అక్షర లేదా భావాతీత బ్రహ్మంపట్ల చేసే నిర్గుణ ఉపాసన. విగ్రహాలు, సాలగ్రామాలు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, భగవాన్ శివుడు, గాయత్రీ దేవి మొదలైన దేవతల చిత్రాలపై చేసే ఆరాధన ప్రతీక ఉపాసన. వినీల ఆకాశం, సర్వవ్యాప్తి అయిన అంతరిక్షం, విశ్వవ్యాప్తమైన సూర్యకాంతి మొదలైనవి నిగూఢ ధ్యానానికి ప్రతీకలు. సగుణోపాసన స్వరూపధ్యానమైతే, నిర్గుణోపాసన నిగూఢమైన రూపరహితధ్యానం.

భగవంతుడి లీలలను వినడం, 'అతడి' నామసంకీర్తన చేయడం, నిరంతర భగవన్నామస్మరణం, భగవంతుడి పాదసేవ, పుష్పాలతో పూజించడం, సాష్టాంగ ప్రణామం, ప్రార్థన, మంత్రపఠనం, ఆత్మసమర్పణ, భాగవతులసేవ, నారాయణ భావంతో మానవసేవ, దేశసేవ మొదలైనవి సగుణఉపాసనలు.

**ఆత్మభావంతో ఓంకారం చేయడం, ఆత్మభావంతో మానవసేవ, దేశసేవ, ఆత్మభావం లేదా బ్రహ్మభావంతో మానసిక ఓంకార జపం 'నేతి', 'నేతి' సిద్ధాంతానికి అనుగుణంగా మాయామోహితమార్గాలను తిరస్కరించి సోఽహం, శివోఽహం లేదా 'అహం బ్రహ్మాస్మి', 'తత్ త్వం అసి' లాంటి మహావాక్యాలని ధ్యానం చేయడమే నిర్గుణో పాసన లేదా అహంగ్రహ ఉ పాసన. సగుణోపాసన భక్తియోగమైతే, నిర్గుణోపాసన జ్ఞానయోగం. సగుణబ్రహ్మాన్ని పూజించేవాళ్ళు, నిర్గుణబ్రహ్మను పూజించేవారు చేరే గమ్యం ఒక్కటే. అయితే నిర్గుణోపాసన చాలా కఠినమైన సాధన. ఆధ్యాత్మికసాధన ఆరంభం నుంచి సాధకుడు తన దేహం మీద వ్యామోహాన్ని, దేహాభిమానాన్ని త్యజించాలి. దేహాభిమానం వున్న వారికి అవినాశి, అక్షరమైన బ్రహ్మాన్ని చేరడం దుర్లభం. అంతేకాక, రూపరహిత, గుణరహిత బ్రహ్మం మీద మనస్సును కేంద్రీకరించడం చాలా కష్టం. అక్షర, నిర్గుణబ్రహ్మాన్ని ధ్యానం చేయడానికి నిశితమైన, ఏకాగ్రత వుండే సూక్ష్మ బుద్ధి అవసరం.**

## భక్తియోగంలోని భావాలు

భక్తియోగం జ్ఞానయోగంకన్నా, తాత్త్వికధ్యానాల కన్నా అతి సులభం. భక్తి యోగంలో భక్తుడు భగవంతుడితో సామీప్య, ప్రియమైన సంబంధంతో వుంటాడు. భక్తుడు తన స్వభావానికి, అభిరుచికి, సామర్థ్యానికి అనుగుణంగా ఆరు భక్తిభావాల్లో ఒక దాన్ని అలవర్చుకుంటాడు.

శాంతభావం, దాస్యభావం, సఖ్యభావం, వాత్సల్యభావం, కాంతాభావం, మాధుర్యభావం అని భగవంతుడిపట్ల భక్తుడికివుండే ఆరు భక్తిభావాలు. ప్రతి భావానికి లక్షణంలోను, తీవ్రతలోను ఒక ప్రత్యేకత వుంటుంది. వివిధభావాలను వాటి తీవ్రతను బట్టి, గాంభీర్యాన్ని బట్టి ఒక

**... అది మన జీవితాన్ని అత్యంత సంతోషకరం చేస్తుంది**

క్రమపద్ధతిలో అమర్చారు. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఇద్దరు భగవంతుడి పట్ల, ఒక పసిబాలుడు తన తలిదండ్రుల పట్లఉండే భావనతో వున్నారు. ఇదే శాంతభావం. దాస్యభావంలో భక్తుడు భగవంతుని పట్ల సేవాభావంతో వున్నారు. భగవంతుడే అతడి యజమాని. హనుమంతుడు భగవంతుడి సేవకులలో అగ్రగణ్యుడు, ఆదర్శమూర్తి. సఖ్యభావంలో సమానత వుంటుంది. అర్జునుడు, కుచేలుడు శ్రీకృష్ణ పరమాత్మ పట్ల సఖ్యభావంతో వున్నారు. భక్తుడు భగవంతుణ్ణి తన కన్నబిడ్డలా ప్రేమించడమే వాత్సల్యభావం. శ్రీకృష్ణుడి పట్ల యశోదకు, శ్రీరాముని పట్ల కౌసల్యకు ఉన్న భక్తిభావం, వాత్సల్యభావం. ఒక భార్యకు తన భర్త పట్ల వుండే భక్తిభావం కాంతాభావం. శ్రీరాముడి పట్ల సీతకు, శ్రీకృష్ణుడి పట్ల రుక్మిణికి వున్న భక్తిభావం కాంతా భావం. భక్తిభావంలో పతాకస్థాయి మాధుర్య భావం. ప్రేమికులిద్దరు ప్రేమభావంతో ఐక్యమైపోతారు. రాధ, మీరాబాయిల భక్తి భావం ప్రేమమయమైన మాధుర్యభావానికి పరాకాష్ఠ.

భక్తి భావాలన్నిటిలోకి మాధుర్యభావం అత్యున్నతమైనది, ఉత్కృష్టమైనది. భక్తి భావాలలో శిఖరం లాంటిది. భక్తుడు భగవంతుణ్ణి ఆరాధిస్తాడు. 'అతడి' నామ సంకీర్తన చేస్తాడు. నిరంతరం భగవన్నామస్మరణ చేస్తాడు. 'అతడి' వైభవాన్ని కొనియాడుతాడు, 'అతడి' మంత్రజపం జేస్తాడు'. 'అతడి' ప్రార్థన చేస్తాడు, సాష్టాంగప్రణామాలాచరిస్తాడు. భగవంతుడి లీలలను విని ఆనందపరవశుడవుతాడు. సంపూర్ణ శరణాగతుడవుతాడు. 'అతడి' అనుగ్రహం, సామీప్యం పొందుతాడు. చివరిగా సాయుజ్యం పొంది భగవంతునిలో లీనమవుతాడు.

మాధుర్యభావంలో భక్తుడికి, భగవంతుడికిమధ్య అవినాభావా సంబంధం వుంటుంది. కాంతా, మాధుర్య భావాలలో ఇంద్రియ లోలత్వం, కామవాంఛ వుండవు. కామవాంఛాలోలురు ఈ భావాలలోని పవిత్రతను అర్థం చేసుకోలేరు. వారి మనస్సుల నిండా కామవాంఛ, అధమమైన ఇంద్రియసుఖాలు నిండివుంటాయి. సూఫీ సంప్రదాయాన్ని పాటించే మహనీయులు కూడా భగవంతుని పట్ల ప్రేయసి, ప్రియ భావంతో వుంటారు. వీరి గీతాలలో వాడే నిగూఢమైన ప్రేమభాషను లౌకికవ్యక్తులు అర్థం చేసుకోలేరు. గోపికలు, రాధ, మీరాబాయి, తుకారాం, నారదుడు, హాఫీజ్ లాంటి గొప్ప భగవద్భక్తులు మాత్రమే ఈప్రేమ భాషను అర్థం చేసుకుంటారు.

## పూజ - ఇష్ట దేవత

భగవంతుణ్ణి పూజించడం ఒక ధర్మాచరణ. దీన్నే ఆరాధన, అర్చన, వందనం, భజన మొదలైన నామాలతో పిలుస్తారు. కొన్ని పూజలకు కొన్ని ప్రత్యేకతలుంటాయి. భగవంతుణ్ణి పూజించడానికి భక్తులు భగవంతుడి ఒక ప్రత్యేక రూపాన్ని ఎన్నుకుంటారు. అతడే భక్తుడి ఇష్టదేవత. వైష్ణవసాంప్రదాయం వారికి మహావిష్ణువు అవతారాలైన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కావచ్చు శైవసాంప్రదాయం వారికి మహాశివుని అష్టరూపాల్లో ఏదైనా కావచ్చు, శాక్తేయులకు దేవి కావచ్చు.

**దేవుడు అందరికి సుఖసంతోషాలనే ప్రసాదిస్తాడు. కానీ, మానవుడే ...**

భక్తుడు తన పూజకు కులదైవాన్ని లేదా కులదేవతను, కుటుంబదైవాన్ని లేదా కుటంబదేవతను ఎంచుకుంటాడు. కొన్ని సందర్భాలలో అతడి ఆధ్యాత్మికగురువు ఆ దేవతను నిర్ణయిస్తాడు. కొన్నిసార్లు తనకు నచ్చిన దైవస్వరూపాన్ని భక్తుడు స్వయంగా తానే నిర్ణయించుకుంటాడు. ఆ రూపమే అతడి ఇష్టదేవత. పూజకోసం ఒక ప్రతిమను కాని చిత్రపటం కాని చిహ్నం (గుర్తు) కాని ఎన్నుకుంటారు. సాలగ్రామం శ్రీహావిష్ణువుకు చిహ్నం అయితే లింగం శివుడి ప్రతిరూపం.

అన్నివస్తువులు పూజకు అర్హత కలిగినవే అయినా భక్తుడు తన మనోభావాలను ప్రభావితం చేసే వస్తువును ఎన్నుకుంటాడు. ఒక ప్రతిమకాని ఒక చిహ్నంకాని భక్తుడి మనస్సులో దేవతాభావం కలుగజేస్తుంది. సాలగ్రామం మనస్సు ఏకాగ్రత వహించడానికి స్ఫూర్తినిస్తుంది. ప్రతి వ్యక్తికి ఒక ప్రతిమపై ఒక చిహ్నంపై ప్రత్యేక అభిమానం వుంటుంది. విగ్రహం, సూర్యుడు, అగ్ని, నీరు, గంగానది, సాలగ్రామం, లింగం – ఇవన్నీ భగవంతుడికి ప్రతీకలు. సాధకులు మనస్సును ధారణ చేయడానికి, హృదయాన్ని పరిశుద్ధ పరచడానికి సహకరిస్తాయి. భక్తుడికి వీటి ప్రభావం పట్ల వుండే విశ్వాసాన్ని, అతడి వ్యక్తిగత అభిప్రాయాలను సూచిస్తాయి. మనోవిజ్ఞానశాస్త్రం దృష్ట్యా ఆలోచిస్తే, ఈ ప్రతిమలు, చిహ్నాలు మనస్సును ప్రత్యేకదిశలో పనిచేయడానికి ఉపకరించే సాధనాలని అర్థమవుతుంది.

చాలామంది అపవిత్రమైన, బలహీనమైన మనస్సుతో వుంటారు. కాబట్టి వీళ్ళు పూజించే వస్తువు అతి పవిత్రంగా వుండాలి. వాళ్లలో విషయవాంఛలను, అయిష్టాన్ని ప్రేరేపించే వస్తువులకు దూరంగా వుండాలి. అయితే పవిత్రమైన మనస్సుతో సర్వత్రా దైవత్వాన్ని దర్శించే ఉన్నతస్థితికి చేరుకున్న సాధకుడు ఎలాంటి వస్తువునైనా పూజించవచ్చు.

భగవంతుడి దివ్యరూపం వుండే ప్రతిమను కాని చిత్రాన్ని కాని ఆరాధనా మూర్తిగా వినియోగిస్తారు, దాన్ని ఆరాధిస్తారు. ఒక మూర్తి, శిల, విగ్రహం, ప్రతిమ – వాటిలోకి ఆమంత్రించిన భగవత్స్వరూపానికి చిహ్నాలు. లింగం భగవాన్ శివుడి చిహ్నం నిరాకార, అద్వితీయ బ్రహ్మనికి ప్రతీక. "ఏకమేవ అద్వితీయం బ్రహ్మ" అంటాయి శ్రుతులు. ఇక్కడ ద్వంద్వం లేదు. శివలింగం అత్యంత కాంతివంతంగా, ఆకర్షణీయంగా, ధారణకు అనువుగా వుంటుంది. రావణాసురుడు శివలింగాన్ని పూజించి, భగవాన్ శివుణ్ణి దర్శించి అమోఘమైన వరాలను పొందాడు.

సాలగ్రామం శ్రీమహావిష్ణువు స్వరూపం, విష్ణువుకు ప్రతీక. భక్తుల అభిరుచి, నమ్మకాలను బట్టి శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, కార్తికేయుడు, గణేశుడు, హనుమంతుడు, దత్తాత్రేయుడు, సీతామాత, లక్ష్మి, పార్వతి, దుర్గ, కాళి, సరస్వతి మొదలైన దేవతల మూర్తులు, చిత్రాలు వున్నాయి. *(సశేషం)*

**... ఆశలతో సృష్టిని, దాని ధర్మాన్ని మార్చే ప్రయత్నం చేస్తూ ఉంటాడు**

# భావ పరిణతి

## మనస్సు - సమత్వం

మూలం : స్వామి దయానంద సరస్వతి సేకరణ : స్వామి సర్వవిదానంద

*(గత సంచిక తరువాయి)*

కర్మ చేయటంలో నీకు ఎంచుకునే అవకాశముంది. ఏ కర్మ చేయాలి. ఎప్పుడు చేయాలి. మొదలగు వాటిని నిర్ణయించుకునే అవకాశం నీకున్నది. కాని వాటి ఫలములు నిర్ణయించుకునే అవకాశం లేదు. దీన్ని చక్కగా అర్థం చేసుకోండి. ఈ విషయం నీ నిత్యజీవితంతో ముడిపడి ఉన్నది. కనుక దీన్ని సన్నిహితంగా అవగతం చేసుకోండి. భగవద్గీత లాంటి సజీవమైన మత ప్రాతిపదికలకు, సంస్కృతికి సంబంధించిన శాస్త్రాన్ని ఆ సంస్కృతిలో నివసించే ప్రజల మనోభావాలను, వారి కర్మలను, కళలు మొదలగు వాటిని పరిశీలించకుండా నీవు వ్యాఖ్యానించ లేవు. మన మత సంప్రదాయాలలో సంస్కృతి అనేక విషయాలు మన మాచరిస్తుంటాము. వాటి మూలములు శాస్త్రములో ఉన్నాయి.

భగవానుడు చెప్తున్నాడు – కర్మయందు నీకధికారమున్నదని. ఎందుచేత? ఎందుకంటే నీకు కర్తృత్వమున్నది గనుక. ఒక గాడిదకు కర్తృత్వం లేదు. అంటే అది కర్మ గురించి ముందుగానే ఆలోచించి బుద్ధి పూర్వకంగా చేయదు. అది తన్నాలనుకుంటే తంతుంది. తాను తన్నే వ్యక్తి తన యజమాని కూడా కావచ్చు. అది తన పనులను బుద్ధి పూర్వకంగా చేయదు కాబట్టి దాన్ని న్యాయస్థానానికి తీసుకువెళ్ళలేము. కర్మయందధికారము లేదు. కాబట్టి కర్మచేసినప్పటికి, దానికి కర్తృత్వం లేదు. కానీ ఒక మానవునిగా నీకు స్వేచ్ఛా సంకల్పమున్నది. కనుక కర్మలనెంచుకునే అధికారమున్నది. 'కర్మన్' పదము యొక్క సప్తమీ విభక్తియైన 'కర్మణి' పదము స్థానాన్ని సూచించకుండా విషయాన్ని తెలుపుతుంది. కాబట్టి 'కర్మణి' పదమున కర్థం 'కర్మందు' అని కాకుండా అధికారః – 'కర్మపరంగా మాత్రమే నీకు అధికారమున్నది. 'మాత్రమే' అన్న పదానికర్థం భగవానుడే వివరించి చెప్పాడు – మాఫలేషు కదాచన ఫలితం విషయంలో ఖచ్చితంగా లేదు.

ఈ శ్లోకాన్ని అధిక శాతం తప్పుగా అర్థం చేసుకుంటునారు. కర్మయోగాన్నీ విధంగా వివరించటం చూస్తున్నాం. – 'ఫలాన్నాశించకుండా కర్మ నిర్వర్తించు' ఫలాన్నాశించకుండా

**జీవుడిలో ఆశలు తాడులా ఊగిసలాడుతూనే ఉంటాయి. ఈ రోజు నిన్నటికంటే**

ఎవరైనా కర్మ నాచరిస్తారా ? కర్మయోగం మీద పుస్తకంలో వ్రాసే అతను కూడా కొన్ని కాపీలే అచ్చు వేయిస్తాడు. ఎందుచేత? అంతకంటే ఎక్కువ కాపీలు అమ్ముడు పోకపోవచ్చునని ఆశిస్తాడు. గ్రంథకర్త కొంత అమ్మకం జరుగుతుందని ఆశిస్తూ గ్రంథాన్నచ్చు వేయటమనే కర్మనాచరిస్తాడు. కానీ ఫలాన్నాశించకుండా కర్మ నాచరించమని సలహాలిస్తాడు. ఆ విధమైన వ్యాఖ్యానాలు జనుల ఆలోచనా విధానాల నెంతగా తప్పుడు దోవ పట్టిస్తాయో వారికి తెలియదు. కర్మ యోగమంటే ఫలాపేక్ష లేకుండా కర్మలనాచరించటమేనని భావించే వారి సంఖ్య అంత ఇంత అని చెప్పటానికి వీలులేదు.

ఫలాపేక్ష లేకుండా ఎవరూ కర్మల నాచరించలేరు. అత్యంత మందబుద్ధి కూడా ఏదో ఒక ఫలం మనసులో లేకుండా ఏ పని చేటపట్టదు. భగవానుడొక సత్యాన్ని చెప్తున్నాడు. – "నీకు కర్మల విషయంలో ఎంచుకునే అవకాశమున్నది. కానీ వాటి ఫలముల విషయములో కాదు" – అని. నీకు ఉచితమనిపించిన కర్మను చేయవచ్చు. కానీ ఒకసారి నిర్తర్వించిన తరువాత దాని ఫల విషయంలో నీకు స్వేచ్ఛ లేదు. ఈ విషయాన్నర్థం చేసుకోవాటానికెంతో పరిణతి కావాలి.

## ఈశ్వరుడు కర్మ ఫలదాత

నేను చేతులతో చప్పట్లు కొట్టినప్పుడు శబ్దమొస్తుంది. ఫలాన్నుత్పన్నం చేయకుండా ఉండటంలో నాకు స్వేచ్ఛలేదు. కర్మ కనురూపంగాని – అంతర్గతం కాని ఫలితాన్ని నేనాశించకూడదు. ఆశిస్తే నేనాశించినవి జరగవు. అప్పుడా ఫలితాన్నుండి నేర్చుకొని వివేకవంతుడను కావాలి. చప్పట్లు కొట్టుట అనే కర్మచేసిన తరువాత శబ్దముత్పన్నం కారాదని ఆంక్ష విధించకూడదు. ఆ ఫలితాన్నుండి నేర్చుకొని నిమిషం క్రితం ఉన్నదానికంటె అధికంగా వివేకవంతుడను కావాలి. కర్మ తనలోనే అంతర్భూతమైన ఫలాన్నే ఉత్పన్నం చేస్తుంది. కనుక కర్మనాచరించటంలో మాత్రమే నాకు స్వేచ్ఛ ఉన్నది ఉన్నది. కానీ దాని ఫలాన్ని నిర్ణయించటంలో కాదు. ఈ విషయాన్ని చాలా చక్కగా సునిశితంగా సన్నిహితంగా అర్థం చేసుకోవాలి.

భగవానుడు మరల చెప్తున్నాడు – 'మా కర్మ ఫలహేతుర్భూః' కర్మ ఫలానికి హేతువు కావద్దు. నీవు కర్మ హేతువువే కానీ కర్మఫల హేతువువి కావు.

నేనీ పుష్పాన్ని వదిలివేసినప్పుడు, అది క్రిందకు పడుతుంది. పుష్పాన్ని వదిలివేయటమొక కర్మ. ఆ కర్మకు నేను కర్తను. కానీ అది క్రిందకు రావటానికి నేను కర్తను కాను. కొన్ని పరిస్థితుల నియమాల కారణంగా పుష్పం క్రిందకు వస్తుంది. వాటికి నేను కర్తను కాను.

**... మెరుగైనదని భావించు, మరుసటి రోజు ఇవాల్టికంటే మెరుగ్గా ఉంటుందని ఆశించు**

నేను పుష్పాన్ని వదిలి వదిలివేయవచ్చు. కానీ కావలసిన పరిస్థితులు–నియమాలు లేనపుడు అది క్రింద పడదు. రోదసీ నౌకలో, ఆకర్షణ శక్తి శూన్యమైనప్పుడు పుష్పాన్ని వదిలివేసినపుడది క్రింద పడదు. ప్రక్కలకు పోవచ్చు. ఆ విధంగా ఫలాన్ని నియమించే నియమాలు. సూత్రాలు ఫలహేతువులవుతాయి. అంతేగాని కర్మచేయటం కాదు. కర్మచేయటం కూడా కొన్ని నియమాల ననుసరించే ఉంటుంది. నేను నా చేతిని కొన్ని నియమ నిబంధనల ననుసరించి మాత్రమే పైకెత్తగలను. చేయి పైకెత్తటమనే కర్మకు నేను కర్తనంటాను. ఎందుకంటే చేయి పైకెత్తకుండా ఉండే స్వేచ్ఛ నాకున్నది. పుష్పాన్ని వదలటానికి వదలకుండా ఉండటానికి నాకు స్వేచ్ఛ ఉన్నది. కానీ ఒకసారి వదలివేసిన తరువాత దాని స్థితిగతులు ప్రకృతి నియమాల – సార్వత్రిక నియమాలపై ఆధారపడి ఉంటాయి.

ఈ నియమముల నేర్పరచిందెవరు ? నీవు నేను కాదు. నియమములు జగత్తులో అంతర్భాగము జగత్తును నీవు సృష్టించలేదు. ఈశ్వరుడు జగత్తును సృష్టించాడు. అది అతడికంటె భిన్నం కాదు. కనుక, పుష్పం క్రిందకు వచ్చినపుడు, ఎవరు దాన్ని క్రిందకు తీసుకువస్తారు? ఈశ్వరుడు దాన్ని క్రిందకు తీసుకువస్తాడు. ఆ విధంగా ఈశ్వరుడు కర్మ ఫలహేతువు – నీవు కర్మ హేతువు. కనుక కర్మ ఉత్పన్నం చేసే ఫలము ఈశ్వరుని నుండి వస్తుంది. అది ఎక్కువగా వచ్చు. తక్కువ గావచ్చు. సమానంగావచ్చు లేక విరుద్ధంగావచ్చు. ఇదీ కర్మ ఫలదాతగా ఈశ్వరుని గుర్తించడం. అదే పరిణతి.

## ప్రసాదము

ఈశ్వరుడు కర్మఫలదాత అని ఒకసారి రూఢి చేసిన తరువాత మన సంస్కృతిని పరిశీలిస్తే ఏ విధంగా ఈ సత్యాన్ని నిత్య జీవితంలో అనుసరిస్తాన్నామో మనం చూడవచ్చు. నీ మిత్రుడు నిన్ను తన ఇంటికాహ్వానించాడనుకుందాం. నీవతనింటికి వెళ్ళినపుడు స్వాగత చిహ్నంగా నీకొక పుష్పాన్నిస్తాడు. నీవు స్వీకరించి దాని సువాసన నాస్వాదిస్తావు. మరి, నీ మిత్రుడు గణేశ భక్తుడు అతడి ఇంటిలో గణేశ భగవానుని పీఠమున్నది. మొదట ఆ పుష్పాన్ని గణేశునకర్పించి ఆ తరువాత నీకిస్తాడు. ఇప్పుడెలా దాన్ని స్వీకరిస్తావు ? నీవు భారతదేశంలో జన్మించావని, హిందుమత సంస్కృతిలో పెరిగావని మర్చిపోకు. ఇప్పుడు చెప్పు. ఎలా స్వీకరిస్తావు ? వాసన చూస్తావా ? లేదు, ముందు నీ కళ్ళ కద్దుకుంటావు. పుష్పమొకటే, నీకందించిన వ్యక్తి కూడా ఒకరే, స్వీకరించిన వారు ఒకరే. కానీ పుష్పంలో ఒక మార్పు వచ్చింది. ఇప్పుడది భగవత్ సన్నిధి నుండి వస్తున్నవి. కళ్ళు అదే పుష్పాన్ని చూస్తాయి.

**సూర్యుని వెలుగు పగలు దారి చూపిస్తే ...**

కానీ మనస్సు ఇంకా దేన్నో చూస్తుంది. అది అత్యంత పవిత్రమైనది. కనుకనే కళ్ళకద్దుకుంటావు. అందులో మనోభావన ఇమిడి ఉన్నది. అందుచేతనే హిందూమతం మనోభావన మీద ఆధారపడినదని, ఈశ్వరుని గురించిన అవగాహన నుండి ఉద్భవించినదని చెప్తుంటాము. నీవిక్కడ పుష్పం కంటే అధికమైనదొకటి చూస్తావు. ఆ పుష్పం భగవత్ సన్నిధినుండి వస్తున్నది అందుచేత దాన్ని ప్రసాదమంటారు. ప్రసాదము ప్రసన్నతను కలిగిస్తుంది. సంతోషంతో స్వీకరించేట్లు చేస్తుంది. పుష్పం భగవత్ సన్నిధి నుండి వస్తున్నదన్న సత్యాన్ని శ్రద్ధా పురస్సరంగా నీవు గ్రహిస్తే, ఆ పుష్పం ప్రసాదంగా మారుతుంది. 'ప్రసాదమ'న్న పదానికి ఇంగ్లీషు భాషలో సమానమైన పదం లేదు.

ప్రసాదం ఏదైనా కావచ్చు. తులసి దళం ప్రసాదం కావచ్చు. పూరేకు కావచ్చు. పటిక బెల్లం కావచ్చు. లడ్డు ప్రసాదం కావచ్చు. లేదా భస్మం ప్రసాదం కావచ్చు. ఈ సభలో కొంతమంది 'ప్రసాద్' పేరుగలవారు ఖచ్చితంగా ఉన్నారని నేను భావిస్తున్నాను. చేతులెత్తండి! ఆ ఇక్కడ నలుగురు ప్రసాదులున్నారు. ప్రతి పిల్లవాడు ప్రసాదమే, ఇవ్వబడ్డాడు కనుక. మనకివ్వబడ్డది ప్రతిది ప్రసాదమే. ప్రతిరోజు ఇంట్లో వండిన ఆహారాన్ని మొదట భగవానునికర్పణ చేస్తాము. కనుక అది ప్రసాదమవుతుంది. ప్రసాదమొక వస్తువు గాదు. అది పూర్తిగా అవగతి నుండి పుడుతుంది. సత్యాన్ని గురించిన అవగాహన ప్రసాద బుద్ధికి ఆధారం.

ఒకసారి ఒకతనికి లడ్డూ నిచ్చారు. తీసుకోవటానికితడు వినయంగానే నిరాకరించాడు. అతడికి, లడ్డూ అంటే అమిత ఇష్టమని అందరికీ తెలుసు. అతడికి తీవ్ర మధుమేహ వ్యాధి ఉంది. డాక్టరతడిని తీపి పదార్థాలు తినవద్దని గట్టిగా చెప్పాడు. కనుక లడ్డూ నంగీకరించ లేకపోయాడు. ఆ లడ్డు ప్రత్యేకంగా తిరుపతి నుండి వచ్చిందని చెప్పారు. "నిజంగా" అన్నాడు. ఆ తరువాత విషయం మారిపోయింది. లడ్డూ నతడు తీసుకున్నాడు. ఎందుచేత ? ఎందుకంటే అదింక కేవలం లడ్డూ మాత్రమే కాదు, అది ప్రసాదం. అది భగవత్ సన్నిధానం నుండి వచ్చిందని తెలిసిన క్షణం నుండి అది ప్రసాదంగా మారిపోతుంది. అదీ చదువంటె.

*(సశేషం)*

**మూర్ఖునికి ఎంత చెప్పినా తెలియదు - తెలిసినా నమ్మడు -**
**నమ్మినా ఆచరించడు - మూర్ఖుడు మూర్ఖుడే వాడిని**
**ఆ దేవుడు కూడా బాగు చేయలేడు**

**... ఆత్మ విశ్వాసం చీకట్లో కూడా దారి చూపిస్తుంది**

# శ్రీ రమణతత్త్వము

- శ్రీమతి బొప్పన అరుణాదేవి

## ఈశ్వర సాక్షాత్కారము సాధ్యమా ?

పూర్వజన్మల గురించి, పునర్జన్మల గురించి అడిగిన వానితో 'ఇప్పటి నీ జీవితం తెలుసుకో, మిగతావి వాటంతట అవే జరుగుతవి. తెలివితేటలు పరిమితంగా ఉంటేనే ఇంత బాధపడుతున్నారు. ఇంకా ఎక్కువ తెలుసుకొని, భారం పెంచుకొని దుఃఖం ఇంతలంతలు చేసుకోవటం ఎందుకు?' అంటారు.

**ఉపవాసం –** మానసిక ఉపవాసం సరియైనది. ఆహారం మితంగా తీసుకుంటూ, అభ్యాసాన్ని కూడా సమంగా సాగించాలి.

వాసనలు నిశ్శేషం కాకుండా ప్రాప్తించిన జ్ఞానం స్థిరంగా ఉండదు. వాటిని పూర్తిగా క్షయింపచేయవలె. లేకుంటే మరల జనింపక తప్పదు. గురుబోధ విన్నంతనే ఆత్మసాక్షాత్కారం కల్గునని కొందరు, ఇతరులు మననం అవసరమంటారు. చిత్తైకాగ్రత వల్లనే అని మరికొందరు అంటారు. సమాధి మూలంగానని వేరొకంరటారు. ఇవన్నీ పైకి వేర్వేరుగా కన్పడినా, నిజానికి అవన్నీ సమానార్థకాలు. వాసనాక్షయం పూర్ణంగా అయితేనే జ్ఞానం సుస్థిరమవుతుంది.

శ్రీ అరవిందులు, శ్రీమాతల ఉపదేశం – శక్తి ఊర్ధ్వం నుంచి క్రిందికి దిగి వస్తుంది. అది అనుభవమవుతుంది.

భగవాన్ 'నీవు నీవుగానే ఉండు. క్రిందికి దిగివచ్చేదిగాని, ప్రత్యక్షమయ్యేది గాని ఏమిలేదు, అహమికను వర్జించుట యొక్కటే నీవు చేయవలసింది. ఉన్నదేదో సదా ఉన్నదే. నీవు నీవుగా ఉండు. అంతకు మించి చేయవలసింది ఏమీ లేదు' అన్నారు. శ్రీరామకృష్ణుడు మోక్షానికి అత్యుత్తమమైనది మార్గం భక్తి అన్నారు. సాధకుని దృష్టిని బట్టి వాని మార్గం.

పురుషకారమూ, విధీ, ఎప్పుడూ ఉండేవే. పూర్వజన్మల్లో చేసిన కర్మల ఫలమే విధి. దానికి దేహంతో సంసర్గము. దేహం తన ఇచ్చవచ్చిన పోకడలు పోనీ, దానితో నీకేమిటి? దానినసలు గమనించడమెందుకు ? దేహమున్నంత కాలం పురుషకారం ఉండేదే. కాని జ్ఞానం ఈ రెంటిని అధిగమిస్తుంది. జ్ఞానాజ్ఞానముల రెండింటికి ఆవలిది ఆత్మ. ఏం జరిగినా అది పురాకృత కర్మల వల్లా, దైవాది ఇతరముల వల్లా జరిగేదే.

**సంపాదిస్తున్నంతకాలం అందరికీ మనం ఆత్మీయులమే. ఒక్కోసారి సంపాదన ...**

చావు పుట్టుకలు, సుఖదుఃఖాలు, ప్రపంచం, అహంకారము అంతా మనస్సే అది నాశనమయితే అన్నీ నాశనమవుతాయి. నిద్రలో మనస్సు అవ్యక్తంగా ఉంది అప్పుడు దానికేమి తెలియదు. కాని మేల్కొనగానే నీవు మునపటి రీతిగానే ఉంటావు. ఆలోచించే వాడుంటేనే అవి వస్తాయి. ఆలోచించేది అహంకారము, దాని మూలాన్ని వెదుకు. అహం అణిగిపోయి ఆత్మ మిగులుతుంది. ప్రపంచం 'సత్యము' అనే వాళ్ళకూ, కాదు 'అసత్యం' అనే వాళ్ళకు కూడా దైవమొక్కటే. వారిలో దృష్టి భేదమున్నది. ఆ వాదాల్లో చిక్కుకోవద్దు. అందరికి గమ్యమొక్కటే దాన్ని పరికించు.

'అరవిందులు పూర్ణ శరణాగతిని విధించారు. మొదట అట్లుచేసి, ఫలితాలకై వేచి, ఆపైన అవసరమైతే ఆ విషయం చర్చించవచ్చును. కాని ఇప్పుడు కాదు. తమ తమ పరిధులను ఉజ్జగింపని వారికి ఆధ్యాత్మికానుభవముల చర్చవల్ల ప్రయోజనమేమి? శరణాగతినర్థం చేసుకో. అహంకరణ మూలంలో విలీనం కావటమే శరణాగతి. ఇక దివ్యచైతన్యాన్ని అవతరింప జేయుటదేమి? ఇప్పటికే అది హృదయంలో లేదేం? దైవము లోనున్నాడటనం సర్వమత సమ్మతం. క్రిందికి తేవటం, దేనిని, ఎక్కడి నుండి, ఎవరా తెచ్చేది, ఎట్లు ? సత్యవస్తువు ఉన్నది. దానిని ఒక చోటు నుండి మరొకచోటుకి తరలించవలసిన పనిలేదు.

చంచల మనస్సు కల్మషమనీ, స్థిరమైనది శుద్ధమని అంటారు. శుద్ధ మానసము తానే బ్రహ్మము. దేవతలు, యోగులూ, వారి దృష్టి క్షణకాలమైనా చెదరనీయక అనంతాన్ని నిరంతరంగా సంతతంగా అనుభవిస్తూ ఉంటారు. చూచేవారికి వారి మనస్సు కర్మ ప్రవృత్తమనే తోస్తుంది. నిజానికట్లా కాదు. చూచేవారి వ్యక్తిత్వ బుద్ధి వారిని అట్టి భావనలకు గురిచేస్తుంది.

శ్రీకృష్ణుడు అర్జునుడితో సర్వభూతములకు ఆత్మనన్నాడేగాని, సర్వభూతాత్మాలకు ఆత్మననలేదు. ఆత్మలో లీనమైన పిదప వ్యక్తిత్వమెక్కడిది ! మూలమే నీవు అవుతావు. ఆపైన శరణాగతి ఏమిటి ? అర్పణం చేసేదెవరు ? ఎవరికి చేస్తావు ? భక్తి, జ్ఞాన విచారముల న్ననిదియే. వైష్ణవుల్లో కూడా నమ్మాళ్వారు ఏమంటారంటే 'నేను, నా అన్న వెలువడరాదని ఉరుల్లో చిక్కుకున్నాను. నన్నెఱుగక, నేనెందెందో పరిభ్రమించాను. ఆత్మజ్ఞుడనయిన తర్వాత, ఇప్పుడు తెలిసింది, నేనే నీవని, నాది అన్నది కూడా నీవే అని' అంటే భక్తి తన్ను తానెరుగుటే. విశిష్టాద్వైతము కూడా దీనిని అంగీకరిస్తున్నది.

సూక్ష్మ పదార్థమైన మనస్సుకు ఈ స్థూలదేహం ఘనీభవించిన రూపం. మనస్సు కరిగిపోయి తేజస్సుగా జ్వలిస్తే, ఆ సరళిలో దేహం హతమైపోతుంది. నందనారు, 'మాణిక్యవాచకర్' మొదలయిన వారు భౌతికరూపం మిగల్చకుండా తేజస్సులో విలీనమయ్యారు.

**... ఆగిపోతే సొంత ఇంట్లో కూడా పరాయివారం అవుతాం**

గాఢభక్తివల్ల శరీరమంతా గగుర్పొడిచి కండరాలను, అస్తులను కరిగించివేశారు వారు. సూక్ష్మదేహము. శబ్దతేజోనిర్మితము. ఈ శబ్ద తేజములు ఇంద్రియాతీతములు, ఇంద్రియ గోచరములు కావు.

శ్రద్ధగా తన పని తాను చేయటం, భగవంతునికి చేసే ఉత్తమ సేవ అంటారు భగవాన్. అహంకారము మఱచి అన్నం తిను. అప్పుడు నీవు తిన్నది భగవత్ప్రసాదమే అవుతుంది.

ఆత్మ విచారం నిలిచిపోతే, లోకవిచారం ఆనంభమౌతుంది. ఆత్మ విచారం కొనసాగితే అనాత్మ అదృశ్యమయిపోయి ఆత్మ మిగులుతుంది. భగవంతుని శరణుజొచ్చితే ఆయనే దాన్ని చూచుకుంటాడు. ఆరంభంలో పూర్ణ శరణాగతి కష్టమే. కాలక్రమేణా అది సాధ్యపడుతుంది.

మృతికి పూర్వం అవసాన క్షణంలో మనిషి శ్వాసకై కోట్లాడుతూ పెద్దగా ఊపిరి తీసుకొనేటప్పుడు వానికి దేహస్మృతి ఉండదు. మరొక దేహాన్ని చిక్కించుకొని, రెంటి మధ్య ఊగిసలాడుతుంటాడు. ప్రస్తుత దేహంపై అభిమానాన్ని పూర్తిగా త్రెంచుకోలేక అతి దీర్ఘంగా ఊపిరి తీసుకుంటూ ఉంటాడు. అప్పుడు వాడు స్వప్నం లాంటి స్థితిలో ఉంటాడు. పరిసరాలు అతనికి తెలియవు. సంస్కారాలు ఉంటాయి కనుక ఆధ్యాత్మిక శక్తి బాగా ఉంటే రెంటికి మధ్య పోరు జరుగుతుంది. దాని చివర ఆ వాసనలు నాశనమై, జీవుడు హృదయంలో చేరి అందు నిత్యశాంతుడూ, ముక్తుడుగా నిలుస్తాడు. జీవుడు హృదయం అంటే పుట్టుక స్థానం చేరుకున్నట్లు ఏదో విశిష్టచలనం, చిఱుగజ్జెల రవళివలె, మహాత్ములకు మాత్రమే అర్థమవుతుంది. ముక్తి నిశ్చయమైన వారి విభవము, దేహము ప్రశాంతంగా, ప్రసన్నంగా ఉంటుంది. శాస్త్రాదులన్నీ ఎవరికి ? యదార్థమయిన నేనుకు అవి అక్కరలేదు. తథ్యమైన నేనుకు అవి అక్కరలేదు. కల్ల 'అహం' కొరకే అవి అన్నీ కావాలి.

ఆత్మజ్ఞానియే సరియైన కర్మయోగి కాగలడు. కర్తృభావన గతించిన పిదప జరిగేదేమిటి? శ్రీ శంకరులు నిష్క్రియనుపదేశిచారు. కాని ఆయన భాష్యాలు రచించారు. వాదాల్లో పాల్గొన్నారు. కర్మలు చేయవలెనా, వలదా అని బాధపడకు. నిన్ను నీవు తెలుసుకో. ఆ మీద కర్మ ఎట్టిదో ఆలోచించు. ఎవరిదా కర్మ ? ఆ కర్మ పూర్తిగాని, కర్తయున్నంతవరకు కర్మఫలం అతడే ఆరగించవలె. అంటే భోక్త కూడా కావలె. కర్త తాను కాదనుకుంటె, వానికిక కర్మ ఎక్కడిది ? అతడు యతి. సంసారాన్ని త్యజించిన సన్న్యాసి.

ఒక సిద్ధాంతానికి నీవు కట్టుబడితే, తదితరాలను ఖండించక తప్పదు. మఠాధిపతులు ఆ కోవలోని వారు.

*(సశేషం)*

**కష్టాలు భయపెట్టడానికి రావు - ...**

# మీ దివ్యత్వాన్ని మరచిపోవద్దు

ఆంగ్లమూలం - స్వామి చిదానంద      అనువాదం - తిప్పరాజు కొండల్‌రావు

దివ్యాత్మ స్వరూపులారా ! ధన్యజీవులారా ! మీరు జ్యోతి స్వరూపమైన, అవినాశి అయిన ఆత్మయనీ, మీరు అత్యంత ప్రకాశవంతమైన ఆధ్యాత్మిక కాంతియనీ మరచిపోవద్దు. మీరు దివ్యత్వం యొక్క మెరుపు అనీ, అన్ని అంధకారాలకు అతీతమైన కాంతులకే కాంతి పుంజమనీ మరవద్దు.

మీ వ్యక్తిత్వం, మీ శరీరం, మనస్సు, బుద్ధి, తెలివి, ఆలోచనలు, ఉద్వేగాలు, కోరికలు, రాగద్వేషాలు, జ్ఞాపకాలు, ఊహలు, మీ మానసిక స్థాయిలో జరిగే వివిధ ప్రక్రియలు – ఇవన్నీ మీ భౌతిక జీవన విధానంలో అవసరమైన విధివిధానాలే. ఇంకా వివరించాలంటే మీ శాశ్వత, దివ్యత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఇవన్నీ ముఖ్యమైన సాధనాలు, ఉపకరణాలు. వీటికి తగిన మూల్యం వుంది.

అయితే, మానవ జీవితంలో ఆధ్యాత్మిక, యోగసాధనకు, జ్ఞానార్జనకు, విమోచనానికి అవసరమైన ఈ ఉపకరణాలు మన బంధానికి, సమన్వయ లోపానికి, మన అంతరంగంలోనూ, బాహ్య ప్రపంచంతోనూ విభేదాలకు, ద్వేషాలకు, మనం కోరుకోని ఎన్నో అనుభవాలకు ముఖ్య కారణాలు. అయినా వీటిని భరించక తప్పదు. "నేను అవినాశి అయిన, ప్రకాశవంతమైన ఆత్మను ; శరీరానికి, మనస్సుకు ; నామ రూపాలకు అతీతమైన ఆధ్యాత్మిక అస్తిత్వాన్ని" అన్న మనలోని చైతన్యానికి అవరోధాలు. అత్యంత అల్పమైన ఆచ్ఛాదనముతో మనల్ని స్థూల, శారీరక, మానసిక స్థాయికి దిగజార్చుతాయి. మన అధ్యాత్మిక చైతన్యాన్ని ఆవిష్కృతంచేసే సాధనలో అడ్డంకులు కల్పిస్తాయి. అందుకే ఇవన్నీ తప్పకుండా భరించాల్సిన బరువులనీ, తాత్కాలిక ముసుగులనీ, తెలుసుకొని క్రమంగా వీటిని తిరస్కరించాలి, తొలగించుకోవాలి.

వీటి ఆచ్ఛాదనా ప్రభావం మనపై ఉన్నా మనలోని ఆత్మను, చైతన్యాన్ని దృఢపరచాలి. మన శాశ్వతమైన, ప్రకాశవంతమైన, స్వభావాన్ని బలపరచాలి. ఈ సాధన నిరంతరం సాగుతూ

... ఎలా బ్రతకాలో నేర్పడానికి వస్తాయి

ఉండాలి. మీరు ప్రకాశవంతమైన, శాశ్వతమైన ఆత్మయనీ, దివ్యత్వం పాపలమనీ, ఎన్నటికీ మరవద్దు. మీరు స్వయంగా దివ్యత్వం గలవారమనీ ఎల్లప్పుడూ జాగరూకలై ఉండాలి. మీ జీవాత్మ పరమాత్మలో ఉండాలి. మీరు పదిసార్లు, వందసార్లు మరచిపోయినా తిరిగి జ్ఞాపకం చేసుకోవాలి. మీలో కలిగిన ఊహలకు స్వస్తిపలికి నిరంతరం సాధన చేస్తూ పోవాలి. దివ్య చైతన్యంలో జీవించండి. మీ నిజమైన, శాశ్వతమైన, అవినాశి అయిన దివ్య అస్తిత్వపు కేంద్రంలో స్థిరంగా ఉండండి.

ప్రకాశవంతమైన మీ ఆధ్యాత్మిక చైతన్యానికి అవరోధాలని తలిచే విషయాలను అధిగమించాలంటే సదా కాంతి, శక్తి, ఆనందం, ఆంతరంగిక శాంతి అన్న సకారాత్మక భావాలు కలిగి ఉండాలి. మీలో అజ్ఞాతంగా ఉన్న మీ చుట్టూ ఉన్న, మీ నిజమైన స్వభావశక్తిని తట్టిలేపాలి. దానిపై ఆచ్ఛాదింపబడిన నామరూపాలనే ముసుగులను తొలగించాలి.

బాహ్య విశ్వంలో ప్రతి వస్తువు ఆధ్యాత్మిక శక్తికి ఒక కేంద్రమే. అది మూల విశ్వశక్తి యొక్క ప్రత్యక్షరూపం. ఒక వృక్షం, ఒక రాయి, కురుస్తున్న వాన, వీస్తున్న గాలి – మీరు ఈ విశ్వంలో రూప, రస, గంధ, శబ్ద, స్పర్శ అనే తన్మాత్రల ద్వారా గ్రహించగలిగే ఏ వస్తువు విషయమైనా, తక్షణమైనా, సుదూరమైనా దివ్య సిద్ధాంతాలతో నిండి ఉన్నాయి. ఇది ఉ పనిషత్‌ద్రష్టల అనుభవం. తాత్కాలికమై, నిరంతరం మార్పుచెందే నామరూపాలకు అదృశ్య ఆధారమైన ఈ చైతన్యాన్ని గుర్తించే, అనుభవించే నిరంతర ప్రయత్నం చేయాలి.

మీరు ఈ చైతన్యంలో స్థిరపడితే మీ చుట్టూ ఓ అద్భుతమైన, దయాళువైన, సాంత్వన చేకూర్చే, ప్రశాంతతను కలిగించే, ప్రకాశవంతమైన అస్తిత్వాన్ని అనుభవిస్తారు. ఆ అనుకూల పరిస్థితుల్లో ప్రత్యక్షంగా కాని, ప్రార్థన ద్వారాకాని ; ఈ శక్తికి ప్రతిరూపమైన దివ్యనామం ద్వారాకాని, మీ మనస్సును ఉత్తేజపరిచే స్వాధ్యాయం ద్వారా కాని మీ మనస్సును, పవిత్రమైన ఉన్నత శిఖరాలకు అధిరోహించ గలుగుతారు.

ప్రత్యేకంగా స్వాధ్యాయం అనే విషయంపట్ల మీ దృష్టిని ఆకర్షింపచేస్తాను. ఎంత చిన్నదైనా ఓ పుస్తకం అవసరం. అయితే మీ అధీనంలో లేని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, అనివార్యమైన కారణాలవల్ల మీకు ఆ చిన్న పుస్తకం అందుబాటులో లేని ఎడల, మీకు ఆ క్షణంలో మీ అంతరంగం నుండి ఓ ఆలంబన కావాలి. ఇలాంటి అత్యవసర పరిస్థితుల కొరకు మీరు పవిత్రమైన గ్రంథాల నుండి సేకరించిన కొన్ని, పవిత్రమైన, స్ఫూర్తి కలిగించే, శక్తిని చేకూర్చే విషయాలు కంఠస్థం చేయాలి. అవి సదా మీ మనస్సులో మెదలుతూ

**గ్రామానికి రోడ్డు (బాట), రోగానికి వైద్యుడు ఎంత ...**

ఉండాలి. ఏ క్షణంలోనైనా వాటిని జ్ఞాపకం చేసుకొని మానసికంగా కాని, వాచకంగా కాని పఠించే అలవాటు కలిగి ఉండాలి.

అందుకే మీ దైనందిన ఆధ్యాత్మిక అధ్యయనంలో భగవద్గీత నుండి కాని, ఉపనిషత్తుల నుండి కాని, ఇతర శాస్త్రాల నుండి కొన్ని ముఖ్యమైన విషయాలను వాక్యాలను, మంత్రాలను శ్లోకాలను కంఠస్థంచేసి ఉండాలి. స్వాధ్యాయం చేయడానికి ఎలాంటి పుస్తకంకాని, గ్రంథంకాని అందుబాటులో లేని అనివార్య పరిస్థితుల్లో మీరు తక్షణం జ్ఞాపకం చేసుకొని మానసికంగా, వాచికంగా అధ్యయనం చేయడానికి ఇలాంటి పవిత్రమైన వాక్యాలు అవసరానికి ఉపకరిస్తాయి. వీటిని మీరు పఠించగానే మీలో అనుకోని ఉత్తేజం కలుగుతుంది. మీ ఆంతరంగిక వాతావరణంలో అనూహ్యమైన మార్పు కలుతుంది. ఈ గొప్ప సందేశాలు మీలో తక్షణం శక్తిని కలిగిస్తాయి.

ఉదాహరణకు మన శాస్త్రాల నుండి కొన్ని వాక్యాలను పరిశీలిద్దాం.

– భగవద్గీత రెండవ అధ్యాయంలోని 20వ శ్లోకంలోని వాక్యం.

**"అజో నిత్యః శాశ్వతో ఽయం పురాణో, న హన్యతే హన్యమానే శరీరే" ॥**

(జననంలేని, శాశ్వతమైన, మార్పులేని, పురాతనమైన ఆత్మ, శరీరం నశించినను నశించదు.)

**"అహమేవ ఽవ్యయో ఽనంతః శుద్ధ విజ్ఞాన విగ్రహః ।**

**సుఖం దుఃఖ న జానామి కథం కశ్యపి వర్తతే" ॥**

(నేను మాత్రమే అవినాశిని, అనంతుణ్ణి, శుద్ధ జ్ఞాన స్వరూపిని, నాకు సుఖదుఃఖాలు తెలియవు, అవి ఎలా ప్రభావం చూపుతాయో తెలియదు).

– శాంతికి గురు గీత నుండి వాక్యాలు.

**"చైతన్యం, శాశ్వతం, శాంతం, వ్యోమాతీతం నిరంజనం.**

(శుద్ధ చైతన్యం, శాశ్వతం, ప్రశాంతం, అంతరిక్ష, ఆకాశాలకు, కల్మషాలకు అతీతం).

వ్యోమాతీతం అంటే, ఉన్నత స్థాయికి చేరిన, నామరూపాల ఈ ప్రపంచానికి అతీతం. మీరు శుద్ధమైన మచ్చలేని ; స్థూలం, ప్రాపంచికం అయిన దానికి అతీతం అయిన ఆ పరమ అస్తిత్వంలో భాగం అన్న భావన కలుగుతుంది.

**... అవసరమో కుటుంబానికి పెద్ద అంత అవసరం**

ఈ విధంగా మీకు స్ఫూర్తిని ఉన్నత చైతన్యాన్ని కలిగించే తక్షణం శక్తిని ప్రసాదించే మీ అస్తిత్వ కేంద్రానికి బలం చేకూర్చే కొన్ని శాస్త్ర వాక్యాలను కంఠస్థంచేసి ఉండాలి. ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయం. సదాస్మరణలో ఉంచండి.

రెండవ విషయం. మీ ప్రార్థనను సృజనాత్మకంగా, శక్తిమంతంగా ఉంచండి. మీ ప్రార్థన – మీ అంతరంగ చైతన్యం, మీ అంతరంగ ఆధ్యాత్మిక అనుబంధం, భగవంతునిలో లీనమయ్యేదిగా ఉండాలి. అంతేకాని "అతడు" సృష్టించిన వాటిలో ఏదో కావాలన్న అభిలాష ఉండకూడదు. "అతడు" మాత్రమే కావాలనీ, "అతని"తో నిరంతర, సజీవ, అంతరంగిక ఆధ్యాత్మిక అనుబంధం ఉండాలనీ ప్రార్థన చేయాలి. దానితో "అతనికి" మీ మధ్యన ఉన్న కాంతి, శక్తి అన్న వారధి దృఢంగా ఉండి "అతని" ద్వారా నిరంతరం ఆధ్యాత్మిక తరంగాలు మీ చైతన్యంలోని ప్రవేశిస్తాయి. ఇదే మీరు భగవంతుణ్ణి అడగాల్సిన విషయం. ఈ ప్రార్థన ద్వారా మీ చైతన్యం అభివృద్ధి చెంది, మీలో అనంతమైన శక్తి పెల్లుబుకుతుంది. ఈ విధంగా మీ ప్రార్థన సృజనాత్మకంగా, సకారాత్మకంగా, ప్రగతిశీలంగా ఉండాలి.

ఇదే అత్యుత్తమమైన ప్రార్థన – "అతడు" సృష్టించిన ప్రపంచం నుండి ఏమీ అర్థించడం కాదు. అన్ని విషయాలకన్నా ప్రముఖమైన "అతని"తో నిరంతరం సాన్నిహిత్యాన్ని కలిగించే "యోగసాధన". ఇదే ప్రార్థన యొక్క నిజమైన ప్రయోజనం. అప్పుడు మీలో ఎలాంటి వెలితి ఉండదు. మీకు ప్రకాశం, శక్తి, జ్ఞానం కలుగుతాయి. మీపై భగవంతుని అపారమైన అనుగ్రహం ఉంటుంది.

✶

•

**హామీ లేని జీవితాంతం కోపం, ఈర్ష్య, అసూయ, అహంకారం ఎందుకు ? బ్రతికిన నాల్గు రోజులు సంతోషంగా బ్రతకాలి. డబ్బు హోదా ఏదీ మన వెంటరాదు**

✶✶✶

**చదువుకున్న ప్రతివారు సంస్కారులు కారు. చదువులేని ప్రతివారు సంస్కారం లేనివారు కారు. ధనిక పేద భేదం లేకుండా అందరిని గౌరవించే వారే సంస్కారవంతులు**

ప్రశ్నించనిదే జవాబు దొరకదు - ...

# శ్రీరామనామం

**- ఆచార్య కసిరెడ్డి**

శ్రీరామనామ ప్రాదుర్భావానికి సంబంధించి పండిత ప్రకాండులెందరో అనేక విధాలుగా ప్రవచించారు. అభినయ నన్నయ భట్టారక బిరుదాంకితులైన శ్రీ పశర్లపాటి వాసుదేవశాస్త్రి తమ వాసుదేవ రామాయణంలో ఈ విధంగా వ్యాఖ్యానించారు.

దశరథేశునికి సంతానం కలిగింది. ఆయన అపూర్వామృతాబ్ధి మధ్యమునిగిపోయాడు. వశిష్ఠ మహర్షి ఆజ్ఞానుసారం జాతకర్మ మహోత్సవాన్ని నిర్వహించాడు. ఈ క్రింది పద్యాలా సందర్భంలోనివే.

**నరనాథుండు వశిష్ఠునాజ్ఞగొని తానారాయణాష్టాక్షరీ**

**వరమంత్రాంతర పంచమాక్షరము, దివ్యచ్ఛైవ పంచాక్షరీ**

**వరమంత్రాంతర మంగళాత్మకలసద్వర్ణ ద్వితీయాక్షరం**

**బు, రహింపన్ జత గూర్చి 'రామ' యని సంబోధించె స్వజ్యేష్ఠునిన్**

– దశరథుడు వశిష్ఠుని ఆజ్ఞ తీసుకొన్నాడు. "ఓం నమోనారాయణాయ" అన్న అష్టాక్షరీ మంత్రంలోని అయిదవ అక్షరమైన 'రా' గ్రహించాడు. ఆ తర్వాతి దివ్యమైనటువంటి "నమశ్శివాయ" అనే శివపంచాక్షరీ మంత్రంలోని రెండవ అక్షరమైన 'మ' గ్రహించాడు. ఈ రెండక్షరాలను జతచేసి తన పెద్ద కొడుకును 'రామ' అని పేరు పెట్టి పిలిచాడు.

ఇందులో స్థితి (విష్ణువు) ఉన్నది. లయము (శివుడు) న్నది. ఇక సృష్టి (బ్రహ్మ) చేరవలసి ఉన్నది. ఈ అంశాల్ని ఆ తర్వాతి పద్యం ఇలా ప్రతిపాదిస్తున్నది.

**సృష్టి నొనరింపకుండియు సృష్టి కల్ల**

**పరమకారణ మగుదాని బ్రహ్మమంద్రు**

**బ్రహ్మశబ్దాంతరాత్మమై పరగునంద్రు**

**'రామ' యని చెప్పబడు నక్షరద్వయంబు**

**... వాడికి తెలియదు. ఎదుటి వాడికి తెలుస్తుంది. అహంకూడా అంతే !**

– సృష్టి చేయకున్నా సృష్టికి పరమకారణమైన దానిని బ్రహ్మయే అని పిలుస్తారు. ఆ బ్రహ్మ శబ్దాంతరాత్మగా 'రామ' నామమనే రెండక్షరాలు ఉన్నాయని అంటారు.

బ్రహ్మ అనే రెండక్షరాల్లో 'బ్ర' లో 'ర' ఉన్నది. 'హ్మ' ల్ 'మ' ఉన్నది. అందుకే బ్రహ్మలో రాముడున్నాడనడం. ఇంతకూ రామ శబ్దాంతరాత్మగా సృష్టిస్థితిలయాలున్నాయన్న మాట. అంతేకాదు ఈ రామ పదంలో యోగులు నిరంతరం రమించడం వల్లకూడా రామనామం పరమార్థ ప్రబోధకం అయ్యిందంటారు శ్రీమద్వ్యాసుదేవరామాయణ కవిపర్యులు.

**యోగులల చిన్మయానందయుత, మనంత**

**మగు పరబ్రహ్మమంచు దామనవరతము**

**హాయిగ రమించచుండుదు రందు వలన**

**నది తదర్థక రామాఖ్యనలరుచుండు**

– అతి చిన్మయానందయుతం ; అనంతమగు పరబ్రహ్మ ; ఇలా భావించి ఆ రామానామంలో యోగులు నిరంతరం రమిస్తుంటారు.

యోగి కోరేదిచిన్మయానందం, పరబ్రహ్మానందం. భోగి కోరేది లౌకికానందం. ఒకటి ఆత్మకు సంబంధించింది. మరొకటి శరీరానికి సంబంధించింది. ఒకటి శాశ్వత సుఖాన్నిస్తుంది. రెండోదిచ్చే క్షణిక భౌతిక సుఖంవల్ల కూడా దుఃఖమే మిగులుతుంది. అందువల్ల రామనామ మొక్కటే శాశ్వతానంద రమణాన్నిస్తుందని భావించాలి.

కవి ఇంతటితో ఆగలేదు. ఇది అద్వితీయమే అయినా ద్వివిధాకృతితో ఉన్నదని తెలియజేస్తున్నారు.

**"రామపదవాచ్యమగు పరబ్రహ్మమద్వి**

**తీయమయ్యును ద్వివిధాకృతిన్ వహించె।**

**చెలగి నారాయణుండంచు 'శివు' డటంచు**

**తదుభయాత్మక తేజమిత్తరిని వెలసె".**

– ఆ రామ పదం శివకేశవాద్వైత ప్రతిపాదకమే అయినా నారాయణా శివా అని ద్వివిధాకృతిని ప్రజ సమ్మానిస్తూనే ఉంది. ఇప్పుడు ఆ ఉభయాత్మక తేజస్సును ప్రజలు రామునిలో సందర్శిస్తున్నారు.

**మనం ముందుకు వెళ్ళాలంటే, నిన్నటి బరువు మోయకూడదు**

మహాకవి శ్రీ పశర్లపాటి వాసుదేవశాస్త్రి రామ పద వ్యాఖ్యానాన్ని ఇంతటితో ఆపలేదు. రామునికి శ్రీని ఆదిగా చేర్చడంలోని అంతరార్థాన్నీ వివరించారు.

**"శ్రీయనగ లక్ష్మి లక్ష్మియే 'సీత' యగుచు**

**రాముని వరించునని ముని రాజు తలచి**

**పిలిచె 'శ్రీరామ' యనుచు, దీవించె బాలు**

**శిరము పై సేసలిడి 'చిరంజీవి' యనుచు".**

– శ్రీ అంటే లక్ష్మీదేవి. ఆ లక్ష్మియే సీతగా జన్మిస్తుంది. రాముణ్ణి వరిస్తుంది అని వశిష్ఠుడు భావించాడు. అందుకే శ్రీరామ అని బాలుణ్ణి దీవించి శిరస్సుపై అక్షతలు చల్లి "చిరంజీవి" అన్నాడు.

లోకంలో సీతారాములనే వాడుకనే ఎక్కువ. సీతా శ్రీరాములని ఎవరూ పిలువరు. శ్రీరాములన్నా సీతారాములనే అర్థమన్నమాట. కవి ఎంత గొప్పగా పరమార్థ ప్రబోధంచేశారో చూడండి ! ఆ తర్వాత భరత లక్ష్మణ శత్రుఘ్నుల పేర్లూ సార్థకాలుగానే కవి వ్యాఖ్యానించారు.

శ్రీరామ పాదారవింద భక్తి భరితుడవుతాడని 'భరతు' డన్నారట. సూక్ష్మబుద్ధి – సులక్షణస్ఫురితుడు లక్ష్మణుడని పిలిచారట. శత్రువులను జయించే దోర్బలాఢ్యుడవుతాడని శత్రుఘ్న నామధేయం ప్రసాదించారట.

ఆ c ...... పేరులో ఏముంది పెన్నిధి అనే వాళ్లు ఊ c ..... పేరులోనే ఉంది పెన్నిధి అనే వాళ్లు ఎప్పటికీ ఉంటారనే అనుకోండి !

అయినా రామనామం మధురం కదా ! మరా మరా అన్న వాల్మీకికే ఆ మధురత్వంలోని బ్రహ్మానందమందింది కదా ! ఆ మహర్షి ఆశ్రమమే రామమయమంటారు. అయోధ్యాకాండలో ఓ సందర్భాన్ని కల్పించుకొని కవి శ్రీ వాసుదేవశాస్త్రి ఇలా రచించారు.

**"వ్యత్యస్తరామనామ, ప్రత్యయ జపసిద్ధి బడసి ప్రాచేతసు, డ**

**ప్రత్యక్షపరాత్మను దా, ప్రత్యక్షమొనుర్చుకొనియె ప్రాజ్ఞులు మెచ్చన్.**

**"రామతారక మంత్ర పురశ్చరణము**

**రామ భగవత్పదాంబుజారాధనంబు**

**రామ పావన నామ పారాయణంబు**

**అబద్ధానికి వేగమె తక్కువ – నిజానికి ఓపిక ఎక్కువ**

రామమయ, మల్ల నాకుజాశ్రమ పదంబు.

"కోకిలంబులు చిల్కలు గోరువంక

పక్షులును, చెట్లకొమ్మలపైన నిల్చి

మాటిమాటికి రామ ! రామా యటంచు

సుధలొలుక గూయునవ్యక్త మధురముగను".

"సాంద్రశాఖోప శాఖా విశాల వృక్ష

మూలతల సన్నివిష్టులై మునికుమారు

లుల్లములు పల్లవింప జేయుదురు మధుర

గీతికలు రామ నామ సంకీర్తనంబు".

(వాసుదేవ రామాయణము, పద్యములు, 414, 15, 16, 17)

రామనామ పరమార్థ జపసాధనా సకుశలుడైన మహాకవి శ్రీ పశర్లపాటి వాసుదేవశాస్త్రి 2500 పై చిలుకు పద్యాలలో వాసుదేవ రామాయణాన్ని రామభక్తుల కందించి ధన్యులైనారు. ఇది సంగ్రహరామాయణమే అయినా శ్రీరామనామచరిత ప్రాశస్త్యానికి హిమాలయ యోత్తుంగ శిఖర పీఠిగా నిలిచింది.

✶

**భగవానుని నామమును దర్శింపజేయుటకు వేరొక దీపము చూపించనవసరము లేదు. ఎందుచేతనంటే అది స్వయంప్రకాశమానమే కదా ! భగవన్నామము తాను ప్రకాశించడమే కాదు, తన ప్రకాశముతో పాటు మన మనస్సులోని అంతరాంతరాలలోనికి చొచ్చుకొని పోతుంది. తన మహా ప్రభావముతో, మెల్లమెల్లగా మనసును నింపి, ఆ శక్తితో మనలను గొప్ప సాత్విక పురుషునిగా మార్చివేయును.**

శ్రమవల్ల శరీరం గట్టిపడితే, కష్టాలవల్ల మానసిక పరిస్థితి పరిపుష్టమవుతుంది

# శ్రీమద్భగవద్గీత - వ్యక్తిత్వ వికాసం

**(ఈ క్రింది అంశాలు గీతార్థాల నుండి గ్రహించినవే. వ్యక్తిత్వ వికాసానికి దోహదంచేసే ఉదాహరణలతో, చిన్న కథలతో సరళంగా వివరించాలి.)**

**- ఆచార్య కసిరెడ్డి**

1) విషాదంలో పడి, అకర్మణ్యులు కారాదు.
2) పుట్టిన ప్రతి వ్యక్తి మరణిస్తాడు.
3) మరణం దేహానికి గాని ఆత్మకు లేదు.
4) పుట్టడం చావడం మళ్లీ పుట్టడం ఇది నిరంతర ప్రక్రియ.
5) చావు పుట్టుకల గురించి ఎవరూ చింతించరాదు.
6) ఎవరి ధర్మకర్మ వారు చేయాలి.
7) కర్మ నిరంతరం చేస్తూనే ఉండాలి, కర్మ ఫలం అందరిది.
8) కర్మఫలం తనకే చెందాలని మాత్రం కర్మచేయరాదు.
9) అందరూ సమానమే.
10) సుఖ దుఃఖాలనే ద్వంద్వాలను సమానంగా చూడాలి.
11) మనశ్శాంతి ఉన్న వారిని కష్టాలు – దుఃఖాలు ఏం చేయవు.
12) శ్రేష్ఠుల మార్గంలో అందరు నడుస్తారు.
13) పరధర్మం భయావహం, తన ధర్మం వదలరాదు.
14) కామక్రోధాలు మోక్ష మార్గానికి శత్రువులు.
15) గుణాలననుసరించే కర్మలు చేస్తారు.
16) కర్మలననుసరించే ఫలితాలు వస్తాయి.
17) ఆత్మనిష్ఠుడైన బ్రహ్మజ్ఞానిని కర్మలు బంధించవు.
18) అన్నింటినీ వదలి పెట్టు – నన్నే శరణని విశ్వసించు.

✶

**కర్తవ్యంలేని వారికి హక్కులుండవు. హక్కులన్నీ కర్తవ్య నిర్వహణ నుండే ఆవిర్భవిస్తాయి**

# ఆడిపాడి

(హాయి హాయిగా జాబిల్లి అనే వరుస . . .)

- భమిడిపాటి ప్రసాదరావు

పల్లవి॥ ఆడిపాడి ఆరేపల్లె, నడయాడి దండి ద్రావి చల్ల
కుండలెల్ల నుగ్గు జేసే, మెండుగా
కట్టియుండి ఎట్లొ ఇల్లు జేరె వింతగా ॥ ॥ఆడిపాడి॥

1) చ॥ జలముల మునిగే వేళల
అల, చెలియల మేలి చీరెల
పలు తెలుగుల దాచిన చాటుగా
కల రవముల గన్యలు వేడగా ॥ఆడిపాడి॥

2) చ॥ వడి, వడి సుర పతి జాలను
కడు, బెడిదపు గిన్కను బూనుచు
వాన, బడజేయ దన కొన వ్రేలితో
వెలుపుడు పగ నగమును దాల్చెనే ॥ఆడిపాడి॥

3) చ॥ పొగరున హ్రదమున నాగమే
పెను విషముగ జలముల జేయగ
పొగ లెగయగ పెలుచన ఆ విధం
గని పదముల జెండెను తామసం ॥ఆడిపాడి॥

4) చ॥ కళ కళ లాడెడి రూపును
గన, కలవర, మొందే భక్తులు
కోరి పిలచిన కనికర మూనుచు
ఇల కరుణ ప్రసాదుని గాంచెను ॥ఆడిపాడి॥

✶

అసత్యంతో సాధించిన విజయం కంటే సత్యంతో సాధించిన పరాజయం మేలు

# హనుమాన్ చాలీసా - 23

- అను, వ్యాఖ్య : ఆచార్య కసిరెడ్డి

**హింది : ఆపనతేజ సమ్హారో ఆపై ॥**
**తీనో లోక హాంకతే కాంపై ॥**

**తెలుగు : నీదు తేజశ్శక్తి నీవె నిలుపుదువయ్య,**
**నీ గర్జచే, మూడు లోకాలు వణకయ్య.**

**భావం :** ఓ ఆంజనేయా ! నీ తేజశ్శక్తిని నీవు మాత్రమే సంభాళిస్తావు. నీవు గర్జిస్తే ముల్లోకాలు గజగజ లాడిపోతాయి.

**వ్యాఖ్య :** ఆంజనేయుని తేజస్సు అంటే శక్తి, పరాక్రమం, పౌరుషం, ప్రభావం. ఆ స్వామిది వాయువంతటి శక్తి. పరాక్రమం రుద్రుడైన పరమేశ్వర సదృశం. పౌరుషం విశ్వాన్ని కంపింపచేసేంతగా ఉంటుంది ; నిలిపేదిగా ఉంటుంది ; లయింపచేసేదిగా ఉంటుంది. ఇక ప్రభావం విశ్వవ్యాప్తం.

అయితే ఈ తేజస్సు విజృంభించదు. ఇది దుష్ట శక్తిని అణచివేస్తుంది. సాధుశక్తిని రక్షిస్తుంది ; సాధుత్వ వికాసానికి దోహదం చేస్తుంది. సుజనత్వాన్ని సృష్టిస్తుంది ; నిలుపుతుంది; వికసింపజేస్తుంది.

ఒక్కసారి స్వామి అవతారాన్ని, శ్రీమద్రాయాణ కథా సన్నివేశాల్ని, ముఖ్యంగా సుందరకాండ విశేషాల్ని పరిశీలిస్తే స్వామి మూర్తిమత్వం కన్నులముందు బొమ్మగట్టి నిలుస్తుంది.

ఇక స్వామి గర్జనకు ముల్లోకాలు కంపిస్తాయంటే ; భయపడాతయని కాదు ; దీనికి చైతన్యాన్ని (కదలికను) నిర్మిస్తుందనే అర్థమే చెప్పుకొందాం ! లేదా ఈ గర్జనకు దుష్టలోకం (దుర్మార్గం) గజగజ వణకి పోతుందని విశ్లేషించుకొందాం ! శ్రీ స్వామి శక్తిని ఉపాసిద్దాం! ఆ శక్తిని పొందుదాం ! నిర్మాణాత్మక కార్యక్రమాలు చేద్దాం !

✶

**మనం వేసే ప్రతి అడుగు అనంత ఆత్మ విశ్వాసంతోనే ఉండాలి. ఎక్కే ప్రతి మెట్టు స్థిరంగా, స్నేహంగా, మోసే ప్రతి బరువు తొణికిసలాడకుండా ఓర్పుతో ఉన్నప్పడే ఆకాశమే దిగి వస్తుందా అన్నట్టు ఆకాశమంత ఆనందంలో మునిగిపోతాం**

**ఓటమి బాధతో కన్నీరు పెట్టకు-కర్తవ్యం మసకబారుతుంది**

# జీవుడా మేలుకో !

- బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

1) గర్వభావము వదిలివేయన్నా
సృష్టిలోపల భూమియెంతో స్వల్పమగునన్నా
విశ్వరూపమునందు గాంచిన
భూమియంతయు ఆవగింజె
అల్పమైన భూమిలోపల
ఇల్లువాకిలి చూచి మురియకు.
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !

అజ్ఞానియగు మనుజుడు తోటివారిలో తానే గొప్పవాడని యెంచి అహంకరించు చుండును. కొంత భూమినిగాని, కొంత ధనమును గాని సంపాదించినచో అతడు తన కంటె గొప్పవారెవరూ లేరని గర్వించును. జీవించి యున్నంతవరకు అవివేకి "నేను ఈ నేలను, ఈ ధనమును సంపాదించితిని. ఈ భూమి నాసొంతము" అని తలపోయుచు గర్వాంధుడగును. అతడు మరణించగానే ఇంకొకడు 'ఈ భూమి, సంపదలు నావి' అని యెంచి విఱ్ఱవీగును. ఇట్టివారిని చూసి ఆ భూమి, సంపదలు తమలో తాము నవ్వుకొనునట. దీనివలన జనుల యొక్క మూఢత్వము తెలియుచున్నది.

అనంత సౌరకుటుంబములలోని ఒక దానియందు ఈ భూగోళము ఒక చిన్న ఆవగింజవలె స్థితిని బొందియున్నది. అందులోనూ ఒకానొక ఖండములో, ఒకానొక దేశములో, ఒకానొక ఊరులో, ఒకానొక ఇంటిలో పరిమితమైన మనుజుడు తన అల్పసంపదలను, శక్తిసామర్థ్యములను చూచి గర్వించుట ఎంతో హాస్యాస్పదము.

కావున ఓ జీవుడా ! అజ్ఞాన స్వప్నము నుండి జాగరూకుడవు కా. సద్గురుని చెంత సత్యవిషయము తెలుసుకో. నీకున్న అల్పశక్తిని, అల్పసంపదలను, బంధ్వాదులనుచూచి

అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకూడదు. అదొక్కటుంటే చాలు ...

గర్వించకు. మదాంధుడవై వ్యర్థముగ నాశమొందకు. అమానిత్వము, అదంభిత్వము, వినయ విధేయతలను అలవరచుకో. భగవద్భక్తిని పెంపొందించుకో. విశ్వనాథుని సంసేవించు. స్వస్వరూప సాక్షాత్కారమునకై సేవ, ధ్యానాది సాధనసలిపి కృతార్థుడవు. కా.

**2) దైవచింతన గలిగియుండన్నా
నిద్రలేవగ, దైవనామము స్మరణచేయన్నా
వ్యర్థవాక్యములన్ని వదలి
దైవనామామృతము గ్రోలుచు
జీవితంబును సార్థకంబుగ
చేసికొనుము సత్వరంబుగ
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !**

పెద్దపరీక్షలను వ్రాయదలంచిన విద్యార్థి నిరంతరము తన పాఠ్యవిషయములనే పఠించుచు, జ్ఞాపకము చేసుకొనుచుండును. ఉదయం లేవగనే నాడు చదువవలసిన పుస్తకములు ఏవికలవో వాటినన్నిటిని సమకూర్చుకొనును. వాటిని నిశితముగ అభ్యసించును. వాటిలో ఏవైనను అర్థముకాని విషయములున్నచో వాటిని ఉపాధ్యాయులను, పెద్దలను అడిగి తెలుసుకొనును. తోటి విద్యార్థులతో కలసినపుడు పాఠ్యవిషయములను, గురించియే చర్చించును. ఈ రీతిగ విద్యార్థి నిరంతరము తన విద్యావిషయమై శ్రవణ, పఠన, మననాదులను గావించుచు, తుదకు పరీక్షయందు సులభముగ ఉత్తీర్ణుడగును. అతడు ఏమాత్రము వృథాకాలయాపన చేసినను, అజాగ్రత్తగ వ్యవహరించినను పూర్ణఫలితమును పొందజాలడు.

అదేప్రకారము ప్రతిమానవునకు, ప్రతి ముముక్షువునుకు ఒక పరీక్ష గలదు. బ్రహ్మాభ్యాసమొనర్చి, అజ్ఞానమును ఛేదించి ఆత్మసామ్రాజ్యమున ప్రవేశించుటయే ఆ పరీక్ష. అద్దానికి ముముక్షువు ప్రాత:కాలమున నిద్రలేచినది మొదలు, రాత్రి పరుండబోవు వరకును దైవచింతన, భగవత్స్మరణ గావించుచుండవలెను. తరచుగ మహాత్ములను, జ్ఞానులను సందర్శించుచు, సేవించుచు వారి బోధలనాలకించి తన ఆధ్యాత్మిక సందేహములను తొలగించును.

✶

**... మనం కోల్పోయిన వాటినన్నింటిని తిరిగి దక్కించుకోవచ్చు**

# నారాయణీయ సంక్షిప్త వివరణము

*(గత సంచిక తరువాయి)* - **శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం**

**91) భక్తి యొక్క మహాత్మ్యము –** మాయా సృష్టియైన ఈ ప్రపంచములో భయమును తొలగించవలెనంటే అది భగవద్భక్తి వలననే సాధ్యమగును. దయాళుడైన ఆ భగవద్భక్తియే సత్పురుషులతో సంగమము కలుగచేయును. అందువలన మేము నీ భక్తులమై నిన్నే పూజించి నీ నామజపమును చేయవలెను. నీ యందుగల భక్తియనే కాంతి కిరణములందు స్నానము చేయవలెను. దు:ఖరాహిత్యము భక్తి వృద్ధిని పొందడము, కర్మములన్నియు తొలగుట. మొదలగు వరములను మాకు ప్రసాదింపుము. ఇవన్నియు మాకు నిత్యావసరములుగా అనుగ్రహింపుము. హే వైకుంఠరాధిపతే ! నీ యొక్క సత్యమనే వెలుగులో మా బుద్ధులు సంగమించి మాకు ముక్తి దశను ప్రసాదింపుము.

**92) కర్మము – భక్తి** :– అనగా కర్మమిశ్రితమైన భక్తి స్వరూపమని అర్థము. ఫలము నాశించక కర్మలనుచేసి దానిని భగవంతునికి అర్పించి దానివలన కలుగు జ్ఞానమే కర్మయోగము. భగవంతుడు ప్రతియుగము నందును ధర్మమునకు హాని (కీడు) కలుగునప్పుడు అవతరించును. కృతయుగమునందు కృష్ణాజినము జటావల్కములు, ధరించి మునిశ్రేష్ఠుడు గాను, త్రేతాయుగమందు అరుణకాంతిగల దేహముతో స్రుక్ స్రువములను ధరించి యజ్ఞపురుషుడుగాను ద్వాపరయుగమందు శ్యామలవర్ణ శోభితుడై పంచాయుధములను ధరించిన వాడిగాను కలియుగములో భక్తి ప్రియుడుగాను ఆయనను ఆరాధించుచున్నారు. ఈ కలియుగమందు దుర్మార్గమును నాశము చేయుటకు ఎనిమిది దివ్యసాధనములు కలవు. అవేవనగా "గీతా, గాయత్రీ, గంగా, తులసి, గోపిచందనము, సాలగ్రామము, ఏకాదశీ ఉవాసము, నామసంకీర్తనము" అనునవి ఈ కలియుగములో భగవంతుని నామావళిని జపించినచో ఈ యుగము సంపూర్ణమగునంతలో, వ్యాధులు తొలగి కష్టాల నుండి నివారణము పొంది భగవంతుని పాదాబ్జములను చేరుకొందుము.

**93) జ్ఞాని యొక్క ఇరువది నాలుగు గురువులు** :– సర్వదా జ్ఞానమును మన మనస్సు అన్వేషించును. అనగా ఈ దృశ్యమానమైన ఈ ప్రపంచములో మనము గాంచుచున్నదెల్ల

**సమయాన్ని సరిగా, వినియోగించుకునే వారికి మిగతా ...**

గురుతుల్యమే. ఎలాగనగా సర్వత్ర వ్యాపించివున్న ఆకాశము, సూక్ష్మమగుటవలన దానికి ఇతర భూతముల యొక్క గుణదోషములేవి అంటవు. అలాగే సకల ప్రాణుల దేహములందు వున్న ఆత్మ నిర్గుణమగుటవలన దానికి గుణదోషములంటవు. కనుక మనము ఆత్మరూపమైన ఆకాశము నుండి సర్వవ్యాపకత్వమును నిర్లిప్తతను నేర్చుకోవలెను. ఇలాగే భూమి నుండి సహనమును వాయువు నుండి అవాస్తవమును అగ్ని నుండి దేహపోషణకై మనము తినుచున్న ఆహారపదార్థముల గుణదోషములను ఎంచక భక్షించడము జలము నుంచి స్వచ్ఛతను పవిత్రతను మాధుర్యమును సాగరము నుండి గాంభీర్యమును నేర్చుకొనవలెను. ఇలాగే ఒక ఆడ ఏనుగు ద్వారా ఆశచేత ఒకమగ ఏనుగు ఎలా బంధింపబడునో అలా మానవుడు స్త్రీ వ్యామోహములో చిక్కుకొని బంధింపబడునో దానిని ఏనుగువలనను ఒక లేడివలనను తుచ్ఛసుఖములను వదలి పరమాత్మసేవకే అంకితము కావలెనని బోధించిన "పింగళ" అను వేశ్యవలనను "ఎర" పై ఆశవలన గాలములో తగులుకున్న చేపవలన మధుర రుచికల భోజనమునకై ఆశపడకూడదనియు "కురరీ" యను పక్షి ఒక మాంసపు ముక్కను తన పిల్లలకు పెట్టవలెననే ఆశతో తీసుకొని వెళ్ళుచుండగా మిగిలిన పక్షులు దానిని చంపుటవలన మనము ధనాదుల రక్షణార్థము మనకు మనమే మరణమును ఆహ్వానించరాదనియు అతిగా తేనెను కూడ పెట్టిన అది పరుల పాలగుననే విషయమును తేనెటీగవలనను, తాను సృష్టించిన గూడును సాలీడు ఎలాగ చివరకు తనలోనే లయింపచేయునో అలాగే భగవంతుడు తాను సృష్టించిన సృష్టి యంతయు చివరకు తనలోనే లయింపచేయువనే విషయమును సాలీడువలనను భగవంతుని సర్వదా ధ్యానిస్తూవుంటే మనము కూడ భగవత్స్వరూపులవుదాములే అన్న విషయమును భ్రమరము వలనను తెలియుచున్నది. కనుక ఈ దృశ్యమానమైన ప్రపంచము మనము చూచు పదార్థములన్నియు మనకు గురువులే. అవి బోధించే విషయములు వేర్వేరు అయినప్పటికిని అంత ఒక్కటే. మన పార్థివ శరీరము కూడ ఒక గురువే. ఈ గురువు వలన మన మనస్సులు నిర్మలములై వుండవలెనని భగవంతుని ప్రార్థించవలెను.

**94) తత్త్వజ్ఞానోత్పత్తి** :- ఎలా రెండు అరణుల ఘర్షణము (రాపిడి) వలన అగ్ని ఉత్పత్తియగునో అలాగే గురుశిష్యుల చర్చలవలన జ్ఞానాగ్ని ఉద్భవించును. ఆ అగ్ని ఔషధము, కర్మము, ఉపాయము, యోగములకంటే ఉత్కృష్టమైనది. దాని వలన "పరమాత్మయైన నీవే నేను - నేనే నీవు" అని తెలుసుకొనే జ్ఞానము ఉత్పన్నతమైనది. అందువలన శ్రమలో భారము లేకుండ మనస్సు ప్రశాంతముగా నుండునట్లు వరమును ప్రసాదింపుము. వేదమనునది ధేనువైతే పురాణములు వత్స (దూడలు) రూపములుగా విరాజిల్లుచున్నవి. గోవు తన దూడను

... మంచి అలవాట్లు కూడా వాటంతట అవే వస్తాయి

దూరము నుండి చూడగానే తన పొదుగుల నుండి క్షీరస్రవణము చేయును. అందువలన ధ్యానమే నా యొక్క ఆత్మార్థమైనసేవ దర్శనము స్పర్శము, పూజా, నయనలీల, గుణము కీర్తనము, నమస్కారము మొదలగునవన్నియు, నా కర్మలు, దానము, హోమము వ్రతము తపము, శాక్యము మొదలైనని జ్ఞానయోగము వీటికెల్ల ఉత్కృష్టమైనది గోపికల అనురాగము అనేభక్తి యోగము. అనగా వారి అనన్య భక్తినే భగవంతుడాదరించును.

**95) ధ్యానయోగము** – హే భగవాన్ ! నీ సమష్టి రూపమైన హిరణ్య గర్భశరీరుడవైయుండి తరువాత జీవాస్థను పొందునప్పుడు సత్వరజస్తమోగుణములతో కూడిన త్రిగుణాత్ముడుగా నున్నప్పుడు సత్వగుణ సంపన్నుడవైయున్నావు. భక్త్యాధిక్యముతో సనకాదిమునులకు హంసరూపుడవై జ్ఞానమును బోధించితివి. ఉద్ధవునకు శ్రేయోమార్గముతో కూడిన ఏకాంతభక్తిని ఉపదేశించితివి. సత్యమనే భక్తిజ్వాలతో మండుచున్న కాష్ఠములన్నియు, మనముచేసిన పాపములే అనుభవములనే కాటుకను నేత్రములకు పూసుకొనిన నేత్రములు పరిశుద్ధములై సత్యవస్తువు గోచరమగును. అందువలననే నీ భక్తులగు మేము నిత్యము నిన్నే ధారణచేసి ధ్యానించెదము. నీవే మాకు శరణము.

**96) భగవద్విభూతియోగము** – హే పరబ్రహ్మ స్వరూపా ! నీవు అణువులలో అణువు మహత్తులో మహత్తువు. రాజులలో మనువు. అక్షరములలో అకార స్వరూపుడవు. మంత్రములలో ఓంకార స్వరూపుడవు. రాక్షసులలో ప్రహ్లాదుడవు. పక్షులలో గరుత్మంతుడవు, పశువులలో కామధేనువు, మునులలో బ్రహ్మర్షియయిన భృగువు ; నదులలో భాగీరథివి విద్వాంసులలో బలిచక్రవర్తివి వీరులలో అర్జునుడవు ; యజ్ఞములలో జపయజ్ఞము నీవే; విశ్వరూపుడవు నీవే ; ప్రతివస్తువునందు నీవే ప్రథముడవు. సంసారమనే సాగరమును తరింపచేసే నౌకవునీవే ; ఆ నావను అనుకూలముగా వీచే వాయువుగా నుండి గమ్యస్థానమునకు చేర్చువాడవు నీవే ; సమస్త విభూతులతో కూడిన నీ సుందరవిగ్రహమును నిరంతరము భక్తితో ధ్యానించి నా హృదయ పీఠములో బంధించి నిలుపుకొందును.

**97) ఉత్తమ భక్తి ప్రార్థన – మార్కండేయోపాఖ్యానము** – మనో వాక్కాయ కర్మములను భగవంతునికే అర్పించిన మార్కండేయుడు ఆయననే (నిన్నే) సర్వకాల సర్వావస్థలందును, స్మరణ, స్తుతులతో ఆరాధించుచున్న అతనికి ఆయువు తక్కువగా వుందని తెలుపుకొని సహస్ర సంవత్సరములు తపమాచరించగా ఆయన యెదుట నరునితోసహ నారాయణుడు సాక్షాత్కరించగా భగవంతుడు వరములడుగుమని ప్రలోభపెట్టగా ఆ ఋషి "నీ మాయను చూపు" మని కోరెను. భగవంతుడు "తథాస్తు" యని చెప్పి, అంతర్హితుడు కాగా తక్షణమే

**బలహీనులు ఎప్పటికీ ఇతరులను క్షమించలేరు, ...**

గాలి మబ్బులు క్రమ్ముకొని హెూరున వర్షము కురవగా ఆ నీటిలో సమస్త ప్రపంచము మునిగిపోగా ఆ ఋషికి ఏమియు తోచక ఆ ప్రళయ జలమందే అటు ఇటు తిరుగుచుండగా ఆయనకు ఒక వటపత్రము (మఱ్ఱి ఆకు) పైన నల్లని వర్ణముతో తన కుడికాలి బొటనవ్రేలును నోటిలో నుంచుకొనియున్న ఒక శిశువు కనిపించెను. అప్పుడా ఋషి ఆ బాలుకుని స్పర్శించుటకు దగ్గరకురాగా, ఆ శిశువు యొక్క ఉచ్ఛ్వాసముతోపాటు ఆ శిశురూపుడైన భగవంతుని లోపల ప్రవేశించి ఆయన కటాక్షమువలన జరామృత్యువులు లేనటువంటి వరమునుపొందెను. ఇప్పటికిని మార్కండేయ మహర్షి చిరంజీవిగా వర్ధిల్లుచున్నాడు.

**98) పరబ్రహ్మతత్త్వము :–** కాలచక్రమును భ్రమణముచేయుచున్న హే చక్రధారీ ! దోషరహితరూపా ! నీ యొక్క పరబ్రహ్మత్త్వమును వర్ణించుటకలవికాదు. అది ఇంద్రియములకు అగోచరమైనది ; అందనిది, నీ కెవరును లేరు. నీ గుణములు దేనియందును లేవు. కావున నీవు కారణ రహితుడవు. నీవు సర్వాంతర్యామివి. "పురుషుడు, పరమ్, చిత్, ఆత్మ" మొదలగునవన్నియు నీలోనే యిమిడియున్నవి. ఎవరైతే చీకటిలో ప్రకాశమనే జ్ఞానమును తెలుసుకొందురో వారే నిన్నుగాంచెదరు. నీవు త్రిమూర్తులలో ప్రథముడవు. త్రిగుణముల తత్త్వము నీవే. జగత్త్రయములకు సృష్టికర్తవు. త్రివిక్రముడవు. వేదప్రత్యయముతో స్తుతింపబడే వాడవు ; యుగత్రయాతీతుడవు. అవస్థాత్రయాతీతుడవు. యోగత్రయసంపన్నుడవు. నీవే మూలతత్త్వ బ్రహ్మస్వరూపుడవు. అటువంటి నీకు మా యొక్క శతకోటి నమస్సుమాంజలులు.

**99) వేదస్వరూపము – భగవన్మహిమ :–** సర్వవ్యాపకుడవైన హే విష్ణో ! నీవు ఆద్యుడవు. సమస్త సృష్టికి కర్తవు. జనన మరణ రహితుడవై నిత్య నూతనముగా వుండువాడవు. హే వైకుంఠనాథా ! అష్టఐశ్వర్యములకంటే నీ నామసంకీర్తనము ఎంతో మహిమాన్వితమైనది. నీవు సీమరహితుడవైన పరబ్రహ్మవు. మహాప్రలయానంతరము, స్థావర జంగమాత్మకమైన ఈ సృష్టియంతయు, నీలో లయమగును. ఇలా ఆ ప్రళయపయోనిధిలో నీవు శేషతల్పముపై శయనించి యుండగా నూతన యుగముదయించగా నీ మాయ యొక్క క్రీకంటి చలనము ననుసరించి చతుర్ముఖ బ్రహ్మను సృష్టించి తరువాత చతుర్దశలోకములను స్థావర జంగమాత్మకములైన ప్రాణులను సృష్టించి పిమ్మట యథార్థస్వరూపమైన నీ జ్ఞానము ద్వారా శతకోటి ఆనందములను సృష్టించి ఎన్నెన్నో అవతారములు లోకసంరక్షణార్థము దాల్చినప్పటికిని శ్రీకృష్ణుడుగా సాక్షాత్కారించే ఈ రూపమే, మా (నా) అందరి హృదయములో నెలకొనియున్నది. మమ్ములను రక్షింపుము.

**... ఎందుకంటే క్షమ బలవంతుల లక్షణం**

**100) కేశాది పాదాంతరూప వర్ణనము :–** భాగవత సారాంశమైన శ్రీ నారాయణీయ గ్రంథకర్తయగు శ్రీ నారాయణ భట్టద్రికి 99 దశకముల వర్ణనానంతరము భగవంతుడు ఆయన యెదుట సాక్షాత్కరించగా ఆ రూపమును చూచి, కేశాది పాదాంతవర్ణనము, ఇలా చేయుచున్నాడు. హే ప్రభూ ! నీవు ఒక తేజోపుంజము, నారాదాది మహర్షులు, ఆస్వాదించిన దివ్యస్వరూపుడవు. ఇటువవంటి దివ్యశోభలతో కూడిన నిన్ను ఇలా వర్ణించుచున్నాను. వన్నెలీను నెమలి ఫించములతో వలయములుగా నుండు నీ ముంగురులు నొక్కులు దీఱి, నిగ, నిగలాడుచున్నవి. నీ ఫాలభాగము, బాలచంద్రునివలే ఆహ్లాదకరముగా నుండి పవిత్రములైన ఊర్ధ్వపుండ్రముతో తీర్చబడి అనుగ్రహ శోభలను ప్రసరించుచున్నది. నీ భ్రూ విలాసములు సంపూర్ణ కృపయనెడి సముద్రమునందలి నవతరంగములవలే చంచలములుగా వున్నవి. నీ యొక్క నేత్రద్వయములు. మనోహరమైన నీలాశోభలతోను దివ్యకాంతులతోను అరుణ కమలములవలే విరాజిల్లుచున్నవి. నీ కవీవికలు (కమలతారకులు) ముగ్ధమనోహరములు నీ నాసికము అత్యున్నతమైనది. నీ యొక్క చెక్కిళ్ళు నిగ్గుటద్దము వంటివి. ఆ అద్దములో అటుయిటు కదలుచున్న మణికుండలముల మిలమిలలు ప్రతి ఫలించుచున్నవి. మల్లెమొగ్గల వంటి దంత పంక్తులు, అరుణశోభలతో కూడిన చిరునవ్వులను వెదజల్లుచున్న నీ బింబా ధరములు చిగురుటాకుల వంటి ఎఱ్ఱని మృదువైన నీ అరచేయి రత్నకంకణములతో విరాజిల్లు నీకరములు అట్టికరములందు ధరింపబడిన జగత్తును మోహింపచేసే విచిత్రమైన వేణువు ; ఆ మురళిని అధరమునకు చేర్చి దానినుండి ప్రసరించే మధురాతి మధురమైనటువంటి సమస్తలోకముల హృదయతాపములను  చల్లార్చె నాదబ్రహ్మామృతము కౌస్తుభమణి శోభలతో విరాజిల్లుచున్న కంఠప్రదేశము, శ్రీవత్స చిహ్నముతో విరాజిల్లుచున్న వక్షస్థలము ; అంగరాగములనే కుంకుమపువ్వు, అగరు కస్తూరి గోరోచనము హరిచందనము మొదలగు వాటితో కూడిన పరిమళమును వెదజల్లుచున్న శరీరము చతుర్దశలోకములను విలీనము చేసుకున్న ఉదరము, ఇలా సమస్తలోకములు ఉదరములో లీనమైనప్పటికిని ఇంద్రనీలమణులు పొదిగియున్న పట్టుపీతాంబరములతో ధరింపబడిన నీ కటి ప్రదేశము (నడుము), ఆ నడుములో రత్నములను పొదిగియున్న కట్యాభరణమును ధరించి శోభిల్లుచున్నది. దంతములాంటి నునువైన తొడలు నీకు పాదాభివందనములు చేయువారి కొఱకు భక్తులముందుంచిన సంపుటములాంటిని జానువులు (మోకాళ్ళు) మంధర పర్వతమునే ఎత్తగల నీ పాదార విందములు క్రమప్రకారము పృథులమైన మనోజ్ఞమైన, నీ జంఘాద్వయము, పుష్పములవలే నున్నటువంటి కాలివ్రేళ్ళు చంద్రకాంతులవలే శోభిల్లే నీ యొక్క నఖములు శబ్దతరంగములే

**ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కానీ, ...**

లేని కృపాసాగరమా ! యోగీంద్రులచే ప్రణతులందుకొనే పాదములుగల వాడా ! నీవు ముక్తులు స్తుతించు వాసస్థలము అనగా ముక్తులకు నీ పాదద్వయము వాసస్థలము. పరమ భక్తులు మోహించే నీ పాదయుగ్మము కల్పవృక్షము వంటిది. నామదియందు నీవు స్థిరముగా నివసించి నా తాపత్రయములను రూపుమాపి సత్యసుఖమనే పరిపూర్ణమైన పరమానంద సంపదను నాకుప్రసాదింపుము. నీ మాహాత్మ్యము అనంతము, కావున దాని నెవరును సంపూర్ణముగా ఎఱుగజాలరు. అయినను నారాయణ భట్టద్రియైన నేను సహస్రాధికముగా శ్రుతి ప్రతిపాదిత విషయములను నీ దివ్య లీలావతార గాథలను నాకు తెలిసినంతవరకు వ్రాసియున్నాను. ఈ గ్రంథము **"నారాయణ" పరమైనది ; "నారాయణ" కృతమైనది. అనగా "కృతికర్తా, కృతిభర్త" ఇరువురు నారాయణులే! కావున దీనిని పఠించే వారికి నిష్ఠతో పారాయణము చేయువారికి వినెడి వారికి వినిపించేవారికి నీ సంపూర్ణానుగ్రహమువలన దీర్ఘాయురారోగ్యములు సకలైశ్వర్యములు సర్వమంగళములు ప్రాప్తించవలెనని ఆశీర్వదింపుము ! స్వామీ !**

ఈ గ్రంథకర్త ప్రతి దశకాంతములో క్రింద సూచించిన వాక్యార్థముతోనే సంపూర్ణము గావించుచున్నారు. మనము కూడ అలాగే చేసిన సంపూర్ణ ఆయురారోగ్యములు కలుగును. ఆ వాక్యార్థమిలాగున్నది.

**"శ్రీ గురువాయూరులో వాసము చేయుచున్న హే గురువాయూరప్పా" దీర్ఘరోగములతో బాధపడుతున్న మారోగములన్నింటిని బాసి మరల మరల ఆ రోగములు రాకుండ మమ్ములను సర్వదా రక్షింపుము ; తండ్రి ! ఇది సత్యము ; సత్యము ; సత్యము.**

సర్వేజనాః సుఖినో భవంతు. ఓం శాంతిః శాంతిః శాంతిః ✶

**గత అనుభవాలను చూసి నేర్చుకుంటూ ముందు చూపుతో**
**ఆశలను అల్లుకుంటు-నీ చుట్టు పరిసరాలను**
**ఓసారి చూడు-నిన్ను నీలో చూసుకో**

✶ ✶ ✶

**ఎందుకు ఈ పని చేస్తున్నాను ? దీనివల్ల ఫలితం ఏమిటి ?**
**ఇందులో విజయం సాధించగలనా ! అనే మూడు ప్రశ్నలు**
**వేసుకోకుండా పని మొదలు పెట్టవద్దు**

**... కోరికలను ఎప్పటికీ తీర్చలేదు**

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం

*(గత సంచిక తరువాయి)*

**సంకలనకర్త : శ్రీ సంకేపల్లి రాజమల్లారెడ్డి** **నామార్థం : ఆచార్య కసిరెడ్డి**

**అగ్రాహ్యః శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్ధనః ।**
**ప్రభూత స్త్రికకుబ్ధామ పవిత్రం మంగళం పరమ్ ॥ (7)**

**55)** **అగ్రాహ్యః –** వాక్కు తదితర కర్మేంద్రియాల చేత గ్రహించడానికి శక్యుడు కాడు.

**56)** **శాశ్వతః –** సర్వకాలాలలో ఉండువాడు.

**57)** **కృష్ణః –** సచ్చిదానంద స్వరూపుడైన పరమాత్ముడు, కృష్ణవర్ణ రూపుము.

**58)** **లోహితాక్షః –** ఎర్రని కన్నులు కలవాడు.

**59)** **ప్రతర్ధనః –** ప్రళయ సమయాల్లో ప్రాణులను హింసించేవాడు.

**60)** **ప్రభూతః –** జ్ఞానం, ఈశ్వరత్వం తదితర గుణాలతో నిండినవాడు.

**61)** **త్రికకుబ్ధామః –** మూడు దిక్కులకూ ఆశ్రయ స్థానమైనవాడు.

**62)** **పవిత్రమ్ –** ప్రపంచంలో శుద్ధముచేసే తృణ విశేషాన్ని మంత్రాన్ని, ఋషిని పవిత్రమని అంటారు.

**63)** **మంగళంపరమ్ –** శుభకరమైనది. శుభరూపమైనది. సర్వభూతాల కంటే ఉత్కృష్టమైనది అయిన బ్రహ్మతత్త్వమని అర్థము.

**ఈశానః ప్రాణదః ప్రాణోజ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః ।**
**హిరణ్య గర్భో భూగర్భో మాధవో మధుసూదనః ॥ (8)**

**64)** **ఈశానః –** సర్వప్రాణులను తమతమ వ్యాపారాలలో నియమించువాడు.

**65)** **ప్రాణదః –** ప్రాణములనైదింటిని అంటే ప్రాణులు కర్మచేయటానికి అవసరమైన వాటిని ఇచ్చేవాడు. ఆ ఐదు ప్రాణాలు ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము అనేవి.

**వైఫల్యం మొదలైందని పయనం ఆపేయకు, పట్టుదల ఆత్మవిశ్వాసంతో ...**

**66)** **ప్రాణః –** క్షేత్రజ్ఞునిగా జీవరూపంలో ఉన్న విష్ణువు ; శ్వాస క్రియలు జరుపువాడు. అంతేగాక జీవుల ప్రాణానికి ప్రాణశక్తినిచ్చే పరమాత్మ అని కూడా అర్థము.

**67)** **జ్యేష్ఠః –** చాలా వయస్సు ఉన్న వారందరిలోనూ మిక్కిలి వృద్ధుడు.

**68)** **శ్రేష్ఠః –** ప్రశంసా పాత్రుడు.

**69)** **ప్రజాపతిః –** సర్వ ప్రజలకు (ప్రాణులకు) రక్షకుడు.

**70)** **హిరణ్యగర్భః –** హిరణ్మయుడైన బ్రహ్మ ఆ పేరుతో భగవంతుని గర్భంలో ఉంటాడు. నాభి నుండి పైకి వచ్చినప్పుడు బ్రహ్మ అయ్యాడు. అంటే హిరణ్యుడే గర్భము నందు కలవాడు అని అర్థము.

**71)** **భూగర్భః –** భూమి గర్భము నందున్నవాడు.

**72)** **మాధవః –** లక్ష్మీధవుడు, మా అనగా లక్ష్మి, ధవుడనగా పతి.

**73)** **మధు సూదనః –** మధువను పేరున్న రాక్షసుణ్ణి సంహరించినవాడు.

**ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః ।**
**అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతిరాత్మవాన్ ॥ (9)**

**74)** **ఈశ్వరః –** సర్వశక్తిమంతుడు.

**75)** **విక్రమీః –** అపరిమిత విక్రమమున్నవాడు.

**76)** **ధన్వీః –** ధనువు గలవాడు.

**77)** **మేధావీః –** అనేక గ్రంథాలను బుద్ధిలో నిలుపుకొనే శక్తి ఉన్నవాడు.

**78)** **విక్రమః –** ప్రపంచాన్ని విశేషంగా ఆక్రమిస్తూ, ఆవలి అవధులను చేరేవాడు.

**79)** **క్రమః –** శీఘ్రంగా నడిచేవాడు, దాటేవాడు, పరుగెత్తేవాడు.

**80)** **అనుత్తమః –** అందరి కంటే ఉత్తముడైనవాడు లేదా తనకంటే ఉత్తములు గాని, గొప్పవాడు గాని లేనివాడు.

**81)** **దురాధర్షః –** రాక్షసులు తదితరుల చేత అణచబడనివాడు.

**82)** **కృతజ్ఞః –** ప్రాణుల కర్మలను కరుణతో తెలుసుకొన్నవాడు, మోక్షాన్ని ఇచ్చేవాడు.

**83)** **కృతిః –** జీవ ప్రయత్నానికి అంటే క్రియాశీల వ్యవహారానికి కృతిగా ఉండేవాడు. అంటే క్రియ అన్నమాట.

**84)** **ఆత్మవాన్ః –** తనకు సంబంధించిన మహిమ ఎంతో ఉన్నవాడు.

✶

**... అక్కడనుంచే కొత్త ప్రయాణం మొదలు పెట్టు**

# పరమప్రేమ స్వరూపుడు - పరమాత్మ

- ఆకుల రామయ్య

పరమాత్మ దృష్టి ప్రేమ దృష్టి. అందుకే, "భగవాన్ నీ దృష్టి నాపై సారించు. నీ కరుణా కటాక్షము నాకు ప్రసాదించు", అని ప్రార్థిస్తాము. బిడ్డ, ఆట బొమ్మలతో ఆడుకుంటున్నంతవరకు, ఏడవకుండా ఉండి, తల్లిని మరిచిపోతుంది. బిడ్డకు తల్లిపై మనస్సు మరలిందంటే, ఎన్ని అందమైన ఆటబొమ్మలను ఇచ్చినా ఏడుపు మానదు. తల్లేకావాలని తల్లడిల్లుతుంది. ఎందుకంటే, తల్లిచూపులో ఉండే ప్రేమ ఆటవస్తువుల్లో కనిపించదు. అమ్మ కళ్లల్లో మెరిసే దయ ఈ ప్రపంచంలో ఎక్కడా దొరుకదు. అట్లాగే, ప్రపంచంలో భక్తుడు భౌతిక సుఖాలలో లీనమై ఉన్నంతవరకు, భక్తుని దృష్టి భగవంతునిపై మరలదు. పరమాత్మపై దృష్టిమరలిందంటే, ప్రపంచంపై నున్న వ్యామోహాలను విడిచిపెడతాడు. భగవంతుని దర్శించేందుకు, ఆయన దయామయ దృష్టిని పొందేందుకు సదా పరితపిస్తూ ఉంటాడు.

పరమాత్మ మనకు సమస్తము ప్రసాదించాడు. అన్నీ అనుభవిస్తూ, ఇచ్చినవాన్ని మరిచిపోతూ ఉంటాము. మనస్సుండేది జ్ఞాపకం పెట్టుకొనేందుకే, అని భావిస్తే, అలా జ్ఞాపకం పెట్టుకోదగినవాడు పరమాత్మ ఒక్కడే. కళ్లు చూచేందుకు ఇవ్వబడ్డాయి. కాని, చూడ దగిందై నాఉంటే, అది పరమాత్మ ఒక్కడే ! లోకంలో గోచరించేది, చూడదగినది అంతటా లోకేశ్వరున్నే. సృష్టికర్తనే. పరమాత్మ, విశ్వాన్ని భరించేవాడు, రక్షించేవాడు. పరమాత్మ మనకిచ్చేది మన కర్మఫలమే. అర్హతనుబట్టి ఏ కర్మకు ఏ ఫలమో పరమాత్మ నిర్ణయించి ప్రసాదిస్తాడు. ఇవన్నీ ధర్మాలు. ధర్మాలు విశ్వమంతా వ్యాపించి ఉన్నాయి. ధర్మాల రూపంలో పరమాత్మే విశ్వమంతా వ్యాపించియున్నాడు. ఆయన దృష్టిని, ఏకర్మ దాటిపోలేదు. ఎవరూ కర్మఫలాలనుండి తప్పించుకోలేరు. ఒక ఫలితం ఇవ్వబడిందంటే, తత్సంబంధమైన కర్మ ముందుగా ఉందనే అర్థం. కర్మాచరణవెనుక ధర్మాలున్నాయి. కర్మ ఫలాలలోను ధర్మాలున్నాయి. ఈ ధర్మాల రూపంలో పరమాత్మే ఉన్నాడు.

**సుఖభోగాలు అబద్ధాల నడుమ జీవితం చాలా ఖర్చుతో ...**

ధర్మం తనపని తాను చేసుకుంటూ పోతుంది. దారి తప్పేది ధర్మం కాదు. ధర్మం దారిలో మనము నడవాలి. దారి తప్పితే దగాపడేది మనమే. ధర్మము భగవంతుని చట్టము– భగవంతుని ఆకారము. ధర్మంలో అవగాహనకే స్థానం, ఆవేదనకు కాదు. మనం ఈ క్షణాన ఈ ప్రపంచంలో ఉన్నాము. తర్వాత కాలంలో ఉండము. నేడు ఉండటానికి ఏ ధర్మం కారణమో, ఒకనాడు ఉండకపోవడానికి ఆ ధర్మమే కారణం. లేనివి వస్తాయి. ఉన్నవి పోతాయి. దానివెనుక కారణాలున్నాయి. ఈ రాకపోకలను మనం ఆపలేము. వీటిని అర్థం చేసుకుని, వీటిమధ్య సుఖంగా ఎలా జీవించాలో మనం నేర్చుకోవాలి. ఈ ప్రపంచం రాకపోకల నిలయం. అందుకే ఇది జగత్తు. వస్తూ పోతూ ఉండేదే ప్రపంచం. కనిపించే ప్రతి వస్తువు, నశించే స్వభావం గలది. కనుక ప్రపంచంలో స్థిరత్వం లేదు. అంతా అస్థిరతే. ఇలా తెలుసుకుంటే బాధలు, భయాలు ఉండవు. ఒకవేళ, నాకు స్థిరత్వం. కావాలి అనుకుంటే, అలా భావించడం తప్పుకాదు. స్థిరత్వం ఎక్కడుందో, దాని స్వరూపమేమిటో తెలుసుకోవాలి. అప్పుడే దానిని పొందగలము. జగత్తులో స్థిరత్వం లేదు. జగదీశ్వరుడే స్థిరము. విశ్వవ్యాప్తంగా పరమాత్మ దృష్టి సమదృష్టి. ఆయన కృప మనకు స్థిరత్వాన్ని ప్రసాదిస్తుంది. శాంతిని, ఆనందాన్ని అనుగ్రహిస్తుంది. ధర్మ స్వరూపుడైన, దయామయుడైన పరమాత్మ చల్లని నీడలో మన జీవితం, ధర్మ పథాన చరించి తరించిపోవాలని భగవంతుని ప్రార్థిస్తాం.

**లోకాస్సమస్తా స్సుఖినోభవంతు** ✶

**శ్లో॥ మృతం శరీరమృత్సృజ్య కాష్టలోష్ట సమంక్షితౌ ।**
**విముఖా బాంధవా యాంతి ధర్మస్థ మనుగచ్ఛతీ ॥**

భా॥ శరీరాన్ని విడిచిపెట్టినప్పుడు ఎవరైనా నీకు తోడు వస్తారా ! బంధువులు, స్నేహితులు ఎవరు అనుసరించరు. అగ్నికి ఆహుతి చేసి లేదా పూడ్చి పెట్టి వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోతారు. మరణం తరువాత జన్మకు, నీకు తోడు వచ్చేది నీవు చేసిన ధర్మము మాత్రమే. ధర్మాచరణపై శ్రద్ధ చూపకపోతే తరువాత నీవే పశ్చాత్తాప పడతావు. అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దు. సంపద ఆరోగ్యం ఉన్నప్పుడే ధర్మాన్ని అనుసరించు ఆచరించు.

**– వేదాచంద్రయ్య**

**... కూడుకొన్నది - సాధారణ సత్యమైన జీవనానికి ఏ ఖర్చుండదు**

# శ్రీ రామాష్టోత్తర శతనామావళిః

1) ఓం శ్రీరామాయ నమః
2) ఓం శ్రీరామభద్రాయ నమః
3) ఓం శ్రీరామచంద్రాయ నమః
4) ఓం శాశ్వతాయ నమః
5) ఓం రాజీవ లోచనాయ నమః
6) ఓం శ్రీమతే నమః
7) ఓం రాజేంద్రాయ నమః
8) ఓం రఘుపుంగవాయ నమః
9) ఓం జానకీ వల్లభాయ నమః
10) ఓం జైత్రాయ నమః
11) ఓం జితమిత్రాయ నమః
12) ఓం జనార్ధానాయ నమః
13) ఓం విశ్వామిత్ర ప్రియాయ నమః
14) ఓం దాంతాయ నమః
15) ఓం శరణత్రాణ తత్పరాయ నమః
16) ఓం వాలి ప్రమథనాయ నమః
17) ఓం వాగ్మినే నమః
18) ఓం సత్యవాచే నమః
19) ఓం సత్యవిక్రమాయ నమః
20) ఓం సత్యవ్రతాయ నమః
21) ఓం వ్రతధరాయ నమః
22) ఓం సదాహనుమదాశ్రితాయ నమః
23) ఓం కౌసలేయాయ నమః
24) ఓం ఖర ధ్వంసినే నమః
25) ఓం విరాధ వధ పండితాయ నమః
26) ఓం విభీషణపరిత్రాత్రే నమః
27) ఓం హర కోదండఖండనాయ నమః
28) ఓం సప్త తాళప్రభేత్రే నమః
29) ఓం దశగ్రీవ శిరోహరాయ నమః
30) ఓం జామదగ్ని మహాదర్పదళనాయ నమః
31) ఓం తాటకాంతకాయ నమః
32) ఓం వేదాంతసారాయ నమః
33) ఓం వేదాత్మనే నమః
34) ఓం భవరోగస్యభేషజాయ నమః
35) ఓం దూషణత్రి శిరోహంత్రే నమః
36) ఓం త్రిమూర్తయే నమః
37) ఓం త్రిగుణాత్మకాయ నమః
38) ఓం త్రివిక్రమాయ నమః
39) ఓం త్రిలోకాత్మనే నమః
40) ఓం పుణ్యచారిత్ర్య కీర్తనాయ నమః
41) ఓం త్రిలోక రక్షకాయ నమః
42) ఓం ధ్వనినే నమః
43) ఓం దండకారణ్య వర్తనాయ నమః
44) ఓం అహల్యా శాపశమనాయ నమః
45) ఓం పితృభక్తాయ నమః
46) ఓం వరప్రదాయ నమః
47) ఓం జితేంద్రియాయ నమః
48) ఓం జిత్రక్రోధాయ నమః
49) ఓం జితామిత్రాయ నమః
50) ఓం జగద్గురవే నమః
51) ఓం ఋక్షవానర సంఘాతినే నమః
52) ఓం చిత్రకూట సమాశ్రయాయ నమః
53) ఓం జయంతత్రాణ వరదాయ నమః
54) ఓం సుమిత్రా పుత్ర సేవితాయ నమః

**మనిషన్నవాడు కష్టాలకు దూరంగా ఉండాలనుకుంటాడు. ...**

55) ఓం సర్వదేవాది దేవాయ నమః
56) ఓం మృతవానర జీవనాయ నమః
57) ఓం మహామారీచ హంత్రే నమః
58) ఓం మహాదేవాయ నమః
59) ఓం మహాభుజాయ నమః
60) ఓం సర్వదేవస్తుతాయ నమః
61) ఓం సౌమ్యాయ నమః
62) ఓం బ్రహ్మణ్యాయ నమః
63) ఓం ముని సంస్తుతాయ నమః
64) ఓం మహాయోగినే నమః
65) ఓం మహోదారాయ నమః
66) ఓం సుగ్రీవేప్సిత రాజ్యదాయ నమః
67) ఓం సర్వపుణ్యాధిక ఫలాయ నమః
68) ఓం స్మృతసర్వాఘ నాశనాయ నమః
69) ఓం ఆదిపురుషాయ నమః
70) ఓం పరమ పురుషాయ నమః
71) ఓం మహాపూరుషాయ నమః
72) ఓం పుణ్యోదయాయ నమః
73) ఓం దయాసారాయ నమః
74) ఓం పురాణ పురుషోత్తమాయ నమః
75) ఓం స్మితవక్త్రాయ నమః
76) ఓం మిత భాషిణే నమః
77) ఓం పూర్వభాషణే నమః
78) ఓం రాఘవాయ నమః
79) ఓం అనంత గుణగంభీరాయ నమః
80) ఓం ధీరోదాత్తగుణోత్తరాయ నమః
81) ఓం మాయామానుష చారిత్రాయ నమః
82) ఓం మహా దేవాదిపూజితాయ నమః
83) ఓం సేతు కృతే నమః
84) ఓం జితవారాశియే నమః
85) ఓం సర్వతీర్థమయాయ నమః
86) ఓం హరయే నమః
87) ఓం శ్యామాంగాయ నమః
88) ఓం సుందరాయ నమః
89) ఓం శూరాయ నమః
90) ఓం పీతవాససే నమః
91) ఓం ధనుర్ధరాయ నమః
92) ఓం సర్వయజ్ఞాధిపాయ నమః
93) ఓం యజ్వినే నమః
94) ఓం జరామరణవర్జితాయ నమః
95) ఓం శివలింగ ప్రతిష్ఠాత్రే నమః
96) ఓం సర్వాపగుణవర్జితాయ నమః
97) ఓం పరమాత్మనే నమః
98) ఓం పరస్మై బ్రహ్మణే నమః
99) ఓం సచ్చిదానంద విగ్రహాయై నమః
100)ఓం పరస్మై జ్యోతిషే నమః
101)ఓం పరస్మై ధామ్నే నమః
102)ఓం పరాకాశాయ నమః
103)ఓం పరాత్పారాయ నమః
104)ఓం పరేశాయ నమః
105)ఓం పారగాయ నమః
106)ఓం పారాయ నమః
107)ఓం సర్వదేవాత్మకాయ నమః
108)ఓం పరస్మై నమః

**శ్రీ రామాష్టోత్తర శతనామావళిః సమాప్తా.**

**(పై నామములతో శ్రీరామ నవమి రోజు శ్రీరామచంద్ర భగవానుని పుష్పములతో అర్చన చేయవలయును.**

**... మనసున్నవాడు ... ఇతరుల కష్టాల్లో తోడు నిలువాలని అనుకుంటాడు**

# *STEPS TO SELF-REALIZATION*

***- Swami Sivananda***

Often man wants to know the taste of a dish, before eating it, he wants to learn to swim without entering water! Theory is not experience, and, naturally, disappointed, he turns away from the Truth, into the open lanes of aimless, purposeless, animal life.

Man is the image of God, and it is as true today as it was in Biblical times, in the Vedic period. Truth does not change, that is the criterion of the Truth. The quest for this Truth is also eternal and ever fresh. In the heart of each individual, there is this yearning to know the Truth. But, to know the Truth is to experience It, not merely understand It with the intellect. The latter is a wayside station, not the destination.

Man wants to know himself, to realize himself. He wants to understand the world around him. He wants to probe into the beyond, in space and in spirit. There is in him an unquenchable hunger to know. He fashions the instruments with which he can acquire that knowledge. He is permanently satisfied with none. Of what use are external instruments and devices ? They are but aids, often poor aids, to his own inner intelligence !

Psychology tries to analyze man's "inside". They that dare to go deep enough are staggered by the vastness of this inner field. They that graze on the surface grope in the dark. Man, the real man, remains the unknown.

The little hands of a babe cannot hold a book, nor can untutored mind read it. The little, finite, frail, impure intellect cannot realize the infinite, radiant Self of man. A dirty mirror, thickly coated with dense soot, cannot reflect your face. Man's impure heart, thickly laden with the subtle impressions of countless lives of un divine life, cannot all at once reveal the Divinity that is enshrined in it.

**Yoga is restraining the mind-stuff (Chitta) from taking various forms (Vrittis)**

***SELF-PURIFICATION***

First things first. Clear the soot and clean the mirror, instead of condemning the mirror or declaring that it is impossible to see one's own reflection in the mirror. Wipe the heart clean of its dross, or the impurity that has accumulated over it, with the brush of purity, of love and of spiritual aspiration. Let the babe grow into a youth and be educated, before the book of life is given into his hands. Man should grow out of his bestiality, grow out of even his mere human nature and become divine, he must be educated in the art and science of Yoga or divine life, before he can understand and realize his essential divine nature.

The ancient sages, the pioneers in this discovery of the soul of man, had seen what sort of requirement the seeker after Truth would need, and what preliminary training and discipline would be indispensable if he desired to realize the Truth. To ignore them is to forfeit the delight of Self-discovery.

Every religion in the world, every school of religious thought, every saint or prophet, has emphasized that man must purify his heart, must grow in selflessness, in self-restraint, truthfulness, humility and purity, before he can really, truly and fruitfully seek after Truth. But, man proud of his discoveries and inventions in the plane of matter, and unwilling to shed the animal in him, vainly attempts to probe the Spirit with his material instruments, and when these cannot find It, declares that It does not exist !

***FAITH***

Yet, Truth does not suffer from such childish denial. It is man himself who suffers. Electric current is not switched off from a live wire by an ignorant man's denial of it, the foolish man receives the shock when he touches the wire. Even so, the ignorant man, who denies God, denies the soul, denies the existence of anything except the gross, "solid"

**Their control is by practise and non-attachment**

world of matter, is rudely awakened to the existence of something beyond, by some unaccountable calamity or untoward event in his own life or in the life around him. Should he have waited for this to happen ? Could he not have paid heed to the warning finger that is raised in the holy scriptures ?

That then is the first and foremost prerequisite – Faith in the wisdom of the men-of-God, who have, by their own radiant example, by their own flaming renunciation of the world of matter and disregard of material pleasures and possessions, silently taught the truth, “The world is transient, rise above it and enter the Eternal Kingdom of God”.

***ACQUISITION OF VIRTUES***

Having acquired this faith in the men-of-God, one should equip oneself with the ‘first things’: virtuous qualities. Virtue is poison to the vicious mind ! The mind will revolt. Faith is the rod that quells it, devotion is the whip that silences it, the sword of aspiration slays it.

The gymnasium, the playground, and other places exist to serve man as fields for the exercise of his body. Similarly, if he has to grow vigorous and health in mind, he has to learn from the men of wisdom and learning, he has to think and reflect over what he has learnt. He has to understand and assimilate. If he has to grow in virtue, if his heart is to expand, he has to enter the field of service, and engage himself in selfless, egoless, untiring service of humanity. It is in the field of such service that he will come face to face with his own inner nature, and, if he is sincere and introspective, he will know what virtue he lacks and what evils lurk within himself.

Without yielding to despondency or depression, he will apply himself to the eradication of vices and cultivation of virtues.

Rooted in faith and devotion, as he grows in virtue, the vision of truth will also grow more and more distinct in him. He will perceive that the body is but the outermost covering, something like the dress he

**It becomes firmly grounded by long, ...**

wears, that the mind itself is a thin veil which hides the light within, but, derives its own luster from it, and that beyond the body and mind, as the substratum of everything, the Self or Reality dwells in his heart. He will realize that with It, everything could assume an importance or value, without It, nothing is of any value.

***MORAL SENSE***

But, first things first. This realization is possible only if the seeker is firmly established in self-control, in divine virtues. The moral sense must be ingrained in him. We can achieve this best by instilling the moral sense in the young. That is the best period to sow the seeds of ethical idealism, moral sense and righteousness. The young men and women in our schools and colleges must learn the fundamentals of morality and ethics. These have been beautifully summed up in the saying: "To help and serve others is virtue, to harm others is sin". This idea must be inscribed on the tablet of the heart of every one of our students. Then and then alone can we hope that out of our colleges will emerge good and noble citizens of whom we, the nation and the whole world, will be proud.

Among such citizens will be found the noble patriot, the great social worker, the man of wisdom, the mystic and the man of God. For, once the foundation of a moral life is well and truly laid, then the inner spiritual aspiration will guide every seeker aright upon the path of Yoga, to the great goal of Self-realization. Let us attend to the first things first.

Hari Om Tat Sat!

✶

**From whatsoever reason this wavering and fickle mind wanders away, it should be curbed and brought to abide in the Self alone.**

**(B.G. 6-26)**

**... constant efforts with great love (for the end to be attained)**

# *SRI BHAGAVANNAMA BODENDRA SARASWATHI - A JEEVAN MUKTA IN JEEVA SAMADHI:*

**(Continued from the previous issue)** ***- Sivananda Muthuraman***

On an auspicious day, Sri Swami Atma Bhodendra Saraswathi performed Pattabhisheka to Purushotham and appointed him as his successor $59^{th}$ Peetadhipathi in the Sri Kanchi Kamakoti Mutt and given the spiritual name of "BODENDRA SARASWATHI". Subsequently Sri Swami Bodendra Saraswathi went on pada yatra to various spiritual centers to spread the efficacy of Ram Nam to the people. He also wrote many Granthas with explanations for easy understanding by the followers. One day when Sri Swami Bodendra Saraswathi was camping with his Guru Sri Swami Atma Bhodendra Saraswathi in the Yatra, his Guru suddenly developed illness and attained Mahasamadhi. Sri Swami Bhodendra Saraswathi performed the religious Karma to his Guru as per the Sanyas Dharma and left to Kanchi Kshetra.

While he was in pada yatra, he came across a Mahan by name SRIDARA VENKATECHARYAL (respectfully called as AYYAVAL) in the holy place called Thiruvisanallur in Tamil Nadu, who was also spreading the Nama Japa to the people. Sri Swami Bhodendra Saraswathi met him and then both used to visit every nook & corner of the various towns and villages to spread the Nama Japa.

At this time when they were camping at a village called Perambur in Tamil Nadu, an orthodox grahastha who was a philanthropist invited both Sri Swami Bhodendra Saraswathi and Sri Sridara Iyyaval to his House for Bikshavandana. First Bikshavandana was offered to Sri Swami Bhodendra Saraswathi. Sri Sridara Iyaval and other devotees were watching Swamiji while eating. Among the devotees, son of the orthodox grahastaha who offered Bikshavandana was also watching. This child was about five years old and was a dumb. He was unable to speak. He showed signs of his eagerness to share the food offered to the Swamiji. Sri Swami Bodendra Saraswathi thought within himself that "I am spreading message to chant Nama Japa to attain Moksha, whereas this child is a dumb and how it will be possible for this child to chant Nama Japa to attain Moksha".

**Or by devotion to Ishvara**

This was worried him and was unable to eat full the food offered as Bikshavandana. He ate little and left the balance in the leaf itself. The dumb child ate the balance food left over by the Swamiji without knowing to anybody. Within seconds the dumb child started speaking and uttered SRI RAMA NAMA. This was a surprise to all those in the house including the other devotees gathered. All have gone to Swamiji in happy mood and prostrated before him and narrated the incidence. This had happened only because of Swamiji's blessings, who willingly left the food balance in the leaf itself.

In the last days, Sri Swami Bhodendra Saraswathi was camping at a place called GOVINDAPURAM in Tamil Nadu, where sacred Cauveri River flows. On the bank of this Cauveri River, beautiful beach exists. He used to go very often to enjoy the beauty of the river and the beach. Many children also go there to play on the Beach sand. Swamiji also joins with them and spend time with the children whenever he goes.

One day he was playing with the children and told them that he is entering into a nearby sand pit and asked them to fill it up with sand after he enters into the pit. Children did the same way and filled up the pit and gone back to their home. Next day Sri Swami Bhodendra Saraswathi's Sishyas started searching for Swamiji but could not find anywhere. Then they went to Cauveri river bed and enquired with the children who were playing there as usual. Children narrated yesterday's incidence to the Sishyas. On hearing the news of Swamiji's disappearance, village people also started coming to the beach. Talking to each other, public started digging the pit and was removing the sand to locate Swamiji. At that time a voice was heard by them saying - "I AM IN SIDDA SAREERA, ATTAINED JEEVAN MUKTI, CHANTING RAM NAAM SANKEERTANA AND HENCE NOT TO DISTURB HIM. BUILD BRINDAVAN AND WORSHIP DAILY. DEVOTEES WHO CHANT ONE LAKH AND EIGHT THOUSAND RAM NAMA DAILY WILL GET MY DARSHAN". This had happened in the year 1692 on a full moon day in the month of September.

Devotees built Tulsi Brindavan on the Maha Samadhi and named it "SADGURU SRI BAGAVAN NAMA BODENDRA SARASWATHI SWAMIGAL ADJISHTANAM". Daily worship is done by scores of his followers and devotees. Devotees throng from various places to visit Sri Swami Bhodendra Saraswathi's Brindavan to seek his holy blessings and to become Jeevan Mukta. It is believed that whoever hears, reads, spread and follow the blessed words of Jeevan Muktas will undoubtedly become Jeevan Mukta in this very same birth. ✶

**His manifesting word is Om**

# *PHILOSOPHY OF RENUNCIATION*

***- Dr. Vanasri***

The most ancient scriptures called *Vedas*, have four sections. The *Veda* has come from the root *vid* means to know. For thousands of years these records remained in the hearts and minds of great Sages, later through their disciples these scriptures came into book form from around 800 B.C. But the Indian scholars do not agree with it. According to them these are not the words taught or spoken by anybody, but *apurusheya.* They are revelations, as are revealed to the great Sages/ Rishi. The sages are great because they strived hard and become great. Modern man cannot be called a Rishi. Rishi has come from the root 'Rishi', *aparokshadarsane'*, '*Rishi teanena'* through which you see. The great sages became instruments because they were very pure. The revelations can come from any one men or women, who have purity of soul. There were great learned women like Gargi, Sulabha, Katyayani and Maitreyi etc. So there is no such restriction that women cannot attain highest wisdom and can't become instrument and men alone are custodians of the knowledge of Brahman.

There are four *Vedas Rig, Yajus, Sama* and *Atharvana Veda*, the last and finest part of the *Vedas* are *Upanishads*. First part is with mantras, which were explained in *Brahmanas* (yajnas) and *Aranyakas (upasana)*. Vedic knowledge was taught by *sakhas*. There are 21 for *Rigveda*,94 for *Krishna Yajurveda*,15 for *Sukla Yajurveda*, 1000 for *Samaveda* and 50 for *Adharvanaveda* as per *Muktikopanishad* (12 &13 slokas). The *Muktiko*Upanishad also says that there are 108 Upanishads available now. The prefix *upa* and *ni*included with the word *shad* which means to annihilate, to loosen, or to attain. The *Upanishads* are meant to loosen the bondage. The teachings of the *Upanishads* loosen the bondage, because of the bondage individuals are not free, because they not free, go through pain, suffering and miseries. Human beings forgot their essential nature. The knowledge of *Upanishads* helps us to loosen our bondage and allows us to establish our essential nature which is the goal of human life. These teaching are called secret because they were

**Or (by the meditation on) the Effulgent Light, which is beyoing all sorrow**

not taught to any ordinary students but taught to only few chosen fortunate. Later Adi Sankaracharya commented upon these texts, then ordinary people started reading them. A book cannot be a teacher. Book cannot explain subtle statements. There are many mysteries, many words are with subtle meanings behind. Traditionally student has to sit near teacher to learn. There are two sorts of knowledges. One *sruti* and the other is *smrithi.* When the great sages imparted their revelations, the knowledge they heard, is called *Sruti.* When this knowledge came through ordinary channel of speech it became *Smriti*. One word in *Upanishads* 'uttishtha' means wake up. Human beings are not awake they are still sleeping. "*Uttishthatajaagratapraapyavaraannibodhata*" Arise! Awake! And enlighten your-self by approaching the great ones. wake up and remain awake to gain *jnana*(knowledge that gives you freedom from all shekels of sufferings, fears and miseries). Freedom from fear is *Upanishadic* message. It does not tell you to run away from the world but to enjoy the world. But there is a way to enjoy. We do not know how to enjoy. *Upanishad* says but there is a way of enjoying it. Our actual purpose of life is to attain that knowledge for freedom, and do not rest until that *Brihadatman* (Brahman) is realized. *Brihad* means the greatest of all. There is nothing great beyond that. That which is not subjected to change, is never born, never dies and is self-existent. Once we realize the Truth our purpose of life is fulfilled. It is not somewhere else It is very much within all sentient beings. According to *Upanishad* we are *atman* as the inner dweller is jiva, the *Atman*everywhere is the *Brahman*. We have to establish our atman in our essential nature *Paramatma* called *Brahman.* We are unable to identify ourselves as *Brahman* because of *maya*. What is this *Maya*? *Maya* is the power of projection of *Hiranyagarbha* which projects this universe. When you see one in many it is because of Maya. It is *anirvachaneeyam*. Why does it happen? No one knows. It is inexpressible. *Upanishad* does not ask you to ignore the world. We are not aware why does world exist in between *atman* and *paramatman*. Cross this delusion created by *Maya* with the help of knowledge, it is not necessary to neglect the world. *IsaUpanishad* is considered as 1$^{st}$among *Upanishads* not because it is very ancient.

**Or (by meditation on) the heart that has given up all attachment to sense-objects**

There are many *Upanishads* ancient than this but it is because of its beautiful teachings. It is complete in itself. Every *Upanishad* is complete by itself. Learned pandits call this *Upanishad* as *VajasaneyaUpanishad*. It is called *Isa Upanishad*, because the first word of first mantra of this *Upanishad* stars with the word *Isa*. *Upanishad* teaches two things. One pointedness and second non-attachment. Non-attachment is the greatest wealth.  When you are free from all other attachments your love is pure. Attachment to things of the world gives pain. Anything you love whether a thing or a human being, it in turn gives only pain. One should know the technic how to love and enjoy the loved ones. *Isopanishad* beautifully describes it step by step and you can enjoy things as you are enjoying today in a better way. Learn to enjoy but there is a way to enjoy.

***Om purnamadhahpurnamidam, Purnatpurnamudachyate,***
***Purnasyapurnamadaya, Purnamevaavasishyte.***

This is all full. What so ever you find in this world came from *Brahman* which is perfect, full and complete. Whatever comes out from the perfect will ever be perfect only. But in our daily life in this world nothing is perfect. Let us examine why nothing is perfect in this world. This *Hiranyagarbha* the projection of *Maya* which is the instrument of *Brahman* to project itself that became many. *Vedanta* never use the word Creation, the world is not created. Then How this world came into existence? It is the manifestation of Lord. In mathematics it is no:1. There is no value for 0 or 00 without no 1 before. Hundred has no existence if one is taken away. Actual existence of all this existence is one, the Brahman! If we are not aware of this Reality we are back to dust. It is only one existent Reality that never dies, never born, never decay that comes and terrifies you. Why are we afraid of it? *Upanishad* gives us freedom from fear of death, the nature of universe, the nature of soul, the nature *Brahman*, the *Saguna* and *Nirguna* both. Absolute Reality with attributes is *Saguna Brahman* and without attributes is *Nirguna Brahman*. My God is nice, beautiful, kind and wonderful is called the God with attributes is *Saguna* and My God is without any attributes is called the *Nirguna.* Finally, all these attributes are annihilated by the one power which is beyond all, unmanifested *Brahman*. *Upanishad* asks us to live for 100 yrs and teaches us to unawareness enjoy the life with freedom from all fears. Fears are because of Truth. **(To be continued)**

**Non-Killing being established, in his presence all enmities cease (in others)**

## ప్రకటన

# ఆధ్యాత్మిక సాధకులకు సదవకాశము

"దివ్యజీవన సంఘము" నకు చెందిన "యోగ వేదాంత ఫారెస్టు అకాడమీ" **92**వ యోగ వేదాంత తరగతులను **4-5-2019** నుండి **30-6-2019**వ తేదీ వరకు రెండు మాసములకొరకు నిర్వహింపనున్నది. ఈ తరగతులు ఋషీకేశ్, శ్రీ శివానందాశ్రమ ప్రాంగణమునందు జరుగును. **20** నుండి **65** సంవత్సరముల మధ్య వయస్సుగల భారతీయ పురుషులకు ఈ తరగతులు స్థానికముగా నిర్వహింపబడును. ఈ తరగతులు ఆంగ్లభాషయందొసంగబడుటచే విద్యార్థులు పట్టభద్రులై ఆంగ్లభాషలో అనర్గళముగా మాట్లాడుట, చదువుట, వ్రాయుట తెలిసియుండవలయును. శిక్షణ, వసతి, భోజనములు ఉచితము. దరఖాస్తు ఫారములు ఇక్కడికి చేరవలసిన చివరి తేదీ **15-3-2018**. ఈ క్రింది అడ్రసు నుండి దరఖాస్తు ఫారము, శిక్షణ ప్రణాళికలను పొందవచ్చును. మఱియు ***www.Sivananda online.org Website*** నుండి కూడా పొందవచ్చును. ***e-mail : yvfa @ dlshq.org.***

***Address :***
***The Registrar***
***The Yoga Vedanta***
***Forest Academy***
***Sivanandanagar - 249192***
***Tehri Garhwal District***
***(Uttarakhand)***

ఇట్లు
స్వామి యోగవేదాంతానంద
రిజిస్ట్రార్ - యోగ
వేదాంత ఫారెస్టు
అకాడమీ

మనసున చింతలు మాను - సిరిమల్లె పూస్తుంది

# శ్రీ శివానందాశ్రమం
# ఆశ్రమ - తదితర వార్తలు

### ✶ ఆచార్య కసిరెడ్డి గారికి రాయప్రోలు పురస్కారం

సుప్రసిద్ధ జాతీయకవి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రథమ అధ్యక్షులు, ఏదేశమేగినా ఎందుకాలిడిన వంటి దేశభక్తి పద్యాల రచయిత, శ్రీరాయప్రోలు సుబ్బారావుగారి పేరిట వంశీ ఆర్ట్స్ థియేటర్స్ వారు నెలకొల్పిన **రాయప్రోలు వంశీ సాహిత్య పురస్కారాన్ని** 2019 మార్చి 13వ తేదీన, ఆచార్య కసిరెడ్డి గారికి ప్రదానం చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా॥ నందిని సిద్ధారెడ్డి గారి చేతుల మీదుగా ఈ పురస్కార ప్రదానం జరిగింది. కణంకణంలో దేశభక్తి ఉన్న ఆచార్య కసిరెడ్డి గారికీ పురస్కారం ప్రదానం చేయడం సముచితంగా ఉందన్నారు వారు. సభకు అధ్యక్షత వహించిన డా॥ వెల్దండ నిత్యానందరావు గారు, శ్రీరాయప్రోలు గారికి, ఆచార్య కసిరెడ్డి గారికి ఓయు తెలంగాణ శాఖ అధ్యక్షత విషయంలో, దేశభక్తి రచనల విషయంలో ఎన్నో పోలికలున్నాయన్నారు. సంస్థ అధ్యక్షులు శ్రీ వంశీ రామరాజు గారు రాయప్రోలుతో తనుకున్న సాన్నిహిత్యాన్ని చెప్పారు. శ్రీమతి తేన్నేటి సుధ స్వాగతం పలికారు. వంశీ పక్షంలో అందరిని సన్మానించారు.

### ✶ ఆశ్రమంలో స్వామిని చంద్రానంద రామనామ సత్సంగం

2019 ఏప్రిల్ 27వ తేదీన, కేరళ అనందాశ్రమానికి చెందిన స్వామిని చంద్రానంద గారి రామనామ సత్సంగ కార్యక్రముంటుంది. ఆశ్రమ అధ్యక్షులు శ్రీ జి. సుధీర్ కుమార్ గారు అందరినీ పాల్గొనవలసిందని ఆహ్వానిస్తున్నారు.

### ✶ శ్రవణా నక్షత్ర సందర్భంగా శ్రీ యోగ బాలాజీ శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రతి నెలా జరిగే విధంగానే ఏప్రిల్ మాసంలో శ్రీ శ్రవణా నక్షత్ర సందర్భంగా, శ్రీ శివానందాశ్రమంలోని శ్రీ యోగ బాలాజీ ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. భక్తులందరు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని ఆశ్రమం కార్యవర్గం ఆహ్వానిస్తున్నది.

... అలవరచుకొని సద్భావాలతో జీవించు, అప్పుడు ఆనందమే నీ చిరునామాగా మారుతుంది

✶ **శ్రీమద్భగవద్గీత గీతా తరగతులు జూన్ నుండి**

ఏప్రిల్ మే మాసాల తర్వాత 2019 జూన్ నెల నుండి యథావిధిగా గీతా శిక్షణా తరగతులు ఆశ్రమంలో నిర్వహింపబడతాయి.

✶ **ప్రతి మంగళవారం భక్తి గీతాల శిక్షణ**

శ్రీ శివానందాశ్రమంలో ప్రతి మంగళవారం సాయం 5 గం. నుండి 6.30 వరకు డా॥ రాజేశ్వరి సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో భక్తి గీతాల గాన శిక్షణ కార్యక్రమముంటుంది. ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నాం.

✶ **గీతాపారాయణం**

నెలలో ప్రతి నాల్గవ శనివారం సాయంకాలం సామూహిక భగవద్గీత పారాయణం జరుగుతుంది. పారాయణానంతరం స్వామీజీ ప్రసంగం యథావిధిగా ఉంటుంది.

✶ **స్వామి సత్యవ్రతానంద సరస్వతీ మహారాజ్ గారి జయంతి**

1932 మే 10 వ తేదీన జన్మించిన స్వామి సత్యవ్రతానంద సరస్వతీ మహారాజ్ గారి జయంతి శివానందాశ్రమంలో మే 10వ తేదీన నిర్వహించుకొంటున్నాం.

స్వామీజీ శిష్యులు, ఆశ్రమ భక్తులు అందరూ పాల్గొంటారని ఆశిస్తున్నాం.

✶

**ప్రతి నెల బుధవారం రోజు**

**ఉచిత సంస్కృత**

**క్లాసులు సా॥ 6 గం॥ల నుండి**
**8.00 గం॥ల వరకు జరుగుతున్నాయి.**
**రండి ! సంస్కృతం నేర్చుకోండి !**
**సంస్కార భారతాన్ని నిర్మించండి !**

ఎదుటివారిని విమర్శించడం చాలా తేలిక, సరి చెయ్యడం చాలా కష్టం

**ఈ మాస విశేష భారతి**

**శ్రీ విళంబి ఫాల్గున బహుళ ద్వాదశి నుండి**
**శ్రీ వికారి చైత్ర బహుళ ఏకాదశి వరకు**


# 2019 ఏప్రిల్

| | |
|---|---|
| 03–04–2019 | మాసశివరాత్రి |
| 05–04–2019 | బాబూ జగ్జీవన్‌రాం జయంతి |
| 06–04–2019 | శ్రీ వికారి సంవత్సరాది (ఉగాది) నింబ కుసుమభక్షణ విద్యారణ్య స్వామి జయంతి, పంచాంగ శ్రవణం |
| 07–04–2019 | ఉమా శివాగ్ని పూజ |
| 09–04–2019 | గణపతి వ్రతం |
| 10–04–2019 | లక్ష్మీ పంచమి |
| 12–04–2019 | సూర్యపూజ |
| 13–04–2019 | శ్రీరామ నవమి – కల్యాణం, జలియన్‌వాలాబాగ్ దురంతరం |
| 14–04–2019 | మేష సంక్రాంతి, అంబేద్కర్ జయంతి, తమిళ సంవత్సరాది |
| 15–04–2019 | విష్ణుడోలోత్సవం |
| 16–04–2019 | వామన ద్వాదశి |
| 17–04–2019 | మహావీర్ జయంతి చైత్ర శు॥ త్రయోదశి |
| 19–04–2019 | చైత్ర పూర్ణిమ, ఇంద్రపూజ |
| 22–04–2019 | సంకష్ట చతుర్థి |
| 27–04–2019 | భరణి కార్తె |

*Printed and Published by G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY, Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters, I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004, Published at A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM 6-1-110, Padmaraonagar,* Secunderabad - 500 025 *Editor Acharya Kasireddy Venkat Reddy.*
Tel : 040-27503274

**నీ జీవితాన్ని నీవే బాగు చేసుకోవాలి. ఇతరులెవ్వరు బాగు చేయలేరు**

**వేమన వేదాంతం**



# అసత్యం నుంచి సత్యంలోకి

ఆ॥వె॥ **ఇంటి యింటిలోని యీశ్వరు నెఱగక,**
**అంటి చూడలేక, యడవులందు**
**నుండగోర, దైవముండ నీయడు వాని**
**విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 89)**

**అర్థం :** ఇంటి + ఇంటిలోని = ప్రతి గృహంలోని – ప్రతి శరీరంలోని – తన శరీరంలోని ; ఈశ్వరుని = పరమాత్మను ; ఎఱుగక = తెలుసుకోలేక ; అంటి చూడలేక = లోన ఉన్న ఆయన్ని తాకి చూడ లేక ; అడవుల + అందును = అరణ్యాలలోన = అజ్ఞానంలోన; ఉండ + కోర = ఉండాలని యిష్టపడ్డా – ఉండాలని కోరుకొన్నా ; వాని = అతణ్ణి ; దైవము+ ఉండను + ఈయడు = పరమాత్మ అలా ఉండనివ్వడు ;

**భావం :** తాను అనే తన శరీరమనే ఇంటిలోనే ఉన్న పరమాత్మను తెలుసుకోలేక అతణ్ణి తాకి లేక – చూడలేక, అజ్ఞానంలోనే ఉండాలని కోరుకొంటాడు. (అరణ్యంలోనే ఉండాలనుకొంటాడు, అయితే లోననే ఉన్న దైవం అతణ్ణి ఆ విధంగానే ఉండనీయడు ; అంటే జ్ఞానమయునిగా చేస్తాడు.

**వ్యాఖ్య :** లోకాన్ని చూచేముందు లోపలికి చూచుకో అంటారు పెద్దలు. అంటే లోపలిది అర్థమైతే లోకమంతా అర్థమవుతుందన్నమాట. సరిగా యోగి వేమన ఇదే చెబుతున్నాడు. నీలోని (ఇంటి యింటిలోని, ప్రతిజీవునిలోని) దేవుణ్ణిచూడక అజ్ఞానంలో (అరణ్యంలో) ఉంటే యెలా ! ఉండాలనుకొన్నా లోనఉన్న దైవం (జ్ఞాని) ఉండనీయడు. ఎందుకంటే మానవుడు సహజంగా జ్ఞాని. అతణ్ణి మాయ కప్పుతుంది. ఆ మాయను తొలగించేది దైవమే (జ్ఞానశక్తే). ఇదంతా శంకరులు బోధించిన అద్వైతంలోనే ఉంది. బ్రహ్మ సత్యం – జగత్తు అసత్యం. అసత్యాన్ని వదలాల్సిందే ! సత్యంవైపు పయనించాల్సిందే. సత్యమే సత్యనారాయణుడు.

– *ఆచార్య కసిరెడ్డి*

*Date of Publication : 23.01.2019 - Posted pm 26, 27th*

***LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018***

***RNI No. TELBIL/2002/08571***

***SIVANANDA BHARATHI (MONTHLY)***

## మంచి శ్లోకం

**ఆరగింపు**

**శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ - శివంచ బడబానలమ్ ।**
**ఆహార పరిణామార్థం - స్మరామిచ వృకోదరమ్ ॥**

**భావం :** అగస్త్యుడూ, కుంభకర్ణుడూ, అగ్ని, శివుడూ, భీముడూ వీళ్ళందరూ బాగా తిని అరిగించుకొన్నారట. అందుకొరకు బాగా తిన్న వాళ్లు, వీరిని స్మరించుకొంటే వారికీ అరుగుతుందట.

## మంచి పద్యం

**చింతవద్దు**

**ఆ॥వె॥ ధనము లేమి యనుట దావానలంబగు**
**తన్ను జెఱచు తనదు దాపు జెఱచు**
**ధనములేమి, మదిని తలచుట పాపంబు**
**విశ్వదాభిరామ వినుర వేమ !**

**భావం :** దారిద్ర్యం దావాగ్నిలాంటిది. అది తననే కాదు అంటే దరిద్రుణ్ణేకాదు, అతని దగ్గర ఉన్న వాళ్లను కూడా కాల్చేస్తుంది (చెఱచు అంటే నాశనం చేస్తుందని అర్థం) అందుకే ధనంలేదనీ, నేను దరిద్రుణ్ణనీ ఆలోచించడమే మహాపాపం **(అలా ఆలోచిస్తే ఇక శాంతి సుఖానందాలుండవని భావం).**

***Book - Post (Printed Matter)***

***To***

______________________________

______________________________

______________________________

______________________________

***Printed and Published by***

***G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,***

***Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,***

***I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,***

***Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM***

***6-1-110, Padmaraonagar,*** Secunderabad - 500 025.

**Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com**

***Editor : Acharya Kasireddy Venkat Reddy.***

Tel : 040-27503274